JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | బుధవారం 29-07-2026
Medchal - Malkajgiri | Wednesday 29-07-2026
Follow: jayabherinews
సంపుటి : 03 | సంచిక : 58
పేజీలు : 8 | వెల : 5
Vol. 03 | Issue 58 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## దేశంలోనే తొలి క్యాన్సర్ పరిశోధనా కేంద్రం

- ఏపీ ప్రభుత్వంతో చారిత్రాత్మక ఒప్పందం
- వైద్య రంగంలో పరిశోధనలకు క్వాంటంవ్యాలీ సేవలు



**జయభేరి, విజయవాడ, జూలై 28 :**

క్యాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాసుటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. రిలయన్స్‌కు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్ఏఐ సంస్థలతో కలిసి ఆస్ట్రాజెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది.







## గురువు రూపంలో మానవ మృగం

- ఛీ..ఛీ.. 50 ఏళ్లు వచ్చాయి
- పేరుకేమో టీచర్.. 4 ఏళ్ల చిన్నారిని కూడా వదల్లేదు, తెలంగాణలో దారుణం!
- పసిమొగ్గను చిదిమేసిన కామాంధుడు.. పోక్సో కేసు నమోదు

**జయభేరి, వరంగల్ :**

సమాజంలో చిన్నారులకు రక్షణ కరువవుతోంది. దేవుడితో సమానమైన పసిమొగ్గలపై కామాంధులు పైశాచికంగా దాడి చేస్తూ తమ వికృత చేష్టలతో సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన గురువులే కీచకులుగా మారుతుండటం తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. నమ్మిన వారే, ఇరుగుపొరుగు వారే ఇలాంటి దారుణాలకు ఒడిగడుతుండటంతో చిన్న పిల్లలను బయటకు పంపాలంటేనే తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటున్నారు.



# రాష్ట్రానికి పీఎంఏవై జీ కింద ఇండ్లు కేటాయించండి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (PMAY-G) కింద 11,56,915 ఇండ్లు కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరాను. ఎల్‌నినో నేపథ్యంలో,వ్యవసాయ పనులు లేకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలు జీవనోపాధికి ఇబ్బంది పడుతున్నందున రాష్ట్రం ప్రతిపాదించే పనులను వీబీ జీ రామ్ జీలో చేర్చాలని కేంద్ర మంత్రిని కోరాను. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మాదిరే లబ్ధిదారులు వీబీ జీ రామ్ లోనూ ఇళ్ల నిర్మాణ సమయంలో 90 రోజుల వరకు పనులు చేసే అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాను.

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**జయభేరి, న్యూ ఢిల్లీ :**

తెలంగాణకు ప్రధానమంత్రి ఆవాస్ యోజనగ్రామీణ్ (PMAYG) కింద 11.56 లక్షల ఇండ్లను కేటాయించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి పలువురు ఎంపీలతో కలిసి కృషి భవన్ లో కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వివరించారు. గత ప్రభుత్వం PMAYG ను వినియోగించుకోకపోవడంతో రాష్ట్రంలో గత పదేళ్లు పేదలు సొంత ఇళ్లు నిర్మించుకోలేకపోయారని, ఇప్పుడు తీవ్ర డిమాండ్ నెలకొందని తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించిన ఆవాస్ ప్లస్ (Awaas+) యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. సాధ్యమైనంత త్వరగా తెలంగాణకు ఇళ్లు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఎల్నినో, తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)లో (వీబీ జీ రామ్ జీ) అదనపు పనులను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వర్షాభావంతో పనులు లేనందున ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, రైతు కూలీలకు జీవనోపాధులు మెరుగుపర్చేందుకు, పంటల వైవిధ్యీకరణ ప్రోత్సాహానికి అదనపు పనులను చట్టంలో చేర్చాలని కోరారు. రైతులు తమ భూముల్లో కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల అభివృద్ధి, మల్బరీ తోటల సాగు, పట్టు పురుగుల పెంపకం షెడ్లు, ఇళ్ల సమీపంలో ఆకు కూరలు, కూరగాయల తోటలు, వెదురు వనాలు పెంచుకునే పనులను వీబీ జీ రామ్ జీలో చేర్చాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.




- నదులను తలపించే రోడ్లు
- జలమయమైన రోడ్లు, స్తంభించిన ట్రాఫిక్
- ముర్షిదాబాద్‌లో అత్యధికంగా 5 సెం.మీ నమోదు
- తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షం దంచికొట్టింది. రోడ్లన్నీ నీటితో నిండిపోయి నదులను తలపిస్తున్నాయి. వాగులు, వంకల్లా మారిన రహదారులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. GHMC, డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. మియాపూర్, కూకట్‌పల్లి, రాయదుర్గంతో పాటు పలు ప్రాంతాల్లో వర్షం. భాగ్యనగరాన్ని మంగళవారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది.

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఏకధాటిగా కురిసిన కుండపోత వానకు రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ముఖ్యంగా కార్యాలయాల పనివేళలు ముగిసే సమయం కావడంతో హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. హైదరాబాద్‌లో నగర వ్యాప్తంగా భారీ వాన కురిసింది. ఈ నేపథ్యంలో అత్యధికంగా ముర్షిదాబాద్ 5 సెటీమీటర్ల వర్షం నమోదైంది. కాగా నగరంలోని పలు చోట్ల భారీ, మోస్తరు వానలు నమోదయ్యాయి. నగరంలో మధ్యాహ్నం నుంచి ఆకాశం పూర్తిగా మేఘావృతం కాగా ఒక్కసారిగా వర్షం మొదలైంది.

7 లో

## జెన్‌జీల మాటున కంత్రిగాళ్లు..

## 13 మందిపై సీబీఐ ఛార్జ్‌షీట్




**జయభేరి, న్యూఢిల్లీ:**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో సీబీఐ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 13 మంది నిందితులపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 13 మంది నిందితులపై నేరపూరిత కుట్ర, మోసం, సాక్ష్యాలు, ఆధారాలు ధ్వంసం కింద ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. వీరిలో ఎన్టీఏ నిపుణులు, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు, మధ్య వర్తులు ఉన్నారు. ఈ సీబీఐ అధికారులు దాదాపు 360 మంది సాక్షుల వాంగ్మూలాలను సేకరించి.. 92 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. తద్వారా కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుల బ్యాంక్ అకౌంట్స్, డీ మాట్ అకౌంట్స్ ఫ్రీజ్ చేశామని.. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని సీబీఐ స్పష్టం చేసింది.

## పరారీలో ఉన్న ట్రైనీ ఐపీఎస్ అరెస్ట్

- మిర్యాలగూడ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఆత్మహత్యాయత్నం, సూసైడ్ నోట్ పేరుతో డ్రామాతో మరిన్ని చిక్కులు




**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన తోటి ట్రైనీ మహిళా ఐపీఎస్ అధికారితో అనుచితంగా ప్రవర్తించిన కేసులో పరారీలో ఉన్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణకు సహకరించకుండా, సెక్షన్ 35(3) BNSS కింద జారీ చేసిన చట్టబద్ధమైన నోటీసులను కూడా తీసుకోకుండా అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయనను నల్గొండ జిల్లా మిర్యాలగూడ వద్ద ప్రత్యేక పోలీస్ బృందాలు గుర్తించి అదుపులోకి తీసుకున్నాయి.

▶▶ మొదటిపేజీ తరువాయి

## రాష్ట్రానికి పీఎంఏవై జీ కింద ఇండ్లు కేటాయించండి

కొండ ప్రాంతాలతో పాటు కొండ వాలుల్లో నీటి నిల్వ చేసుకునే కందకాలు, ఇప్పటికే ఉన్న ప్లాంటేషన్లు, పండ్ల తోటల్లో తేమ రక్షణకు కందకాల నిర్మాణం, వరదలు, ఇసుక మేటలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణకు అవసరమైన పనులు వీబీ జీ రామ్ జీలో చేపట్టాలని కోరారు. ఉపాధి హామీ పథకం (MGNREGS) కింద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ సమయంలో 90 రోజుల వరకు పనులు చేసే అవకాశం ఉండేదని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. వీబీ జీ రామ్ జీ లోనూ అందుకు అనుమతి ఇప్పించాలని కోరారు. స్థానిక అవసరాలకు తగినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే ఇతర పనులను వీబీ జీ రామ్ జీలో చేర్చాలన్నారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు ఎం అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, ఎక్స్అఫిషియో స్పెషల్ సెక్రటరీ రామకృష్ణారావు, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ వున్నారు.

## హైదరాబాద్ లో భారీ వర్షం

రాజేంద్ర నగర్‌లో ప్రారంభమైన వాన క్రమంగా నగరమంతా వ్యాపిస్తూ వచ్చింది. అక్కడక్కడా భారీగా, కొన్ని చోట్ల మోస్తరుగా కురుస్తూ భాగ్యనగరాన్ని తడిపేసింది. భారీవర్షంతో రహదారులు జలమయమయ్యాయి. పలుచోట్ల డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నగరంలోని ముషీరాబాద్‌లో అత్యధిక వర్ష పాతం నమోదైంది.

**నగరంలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం ఇలా నమోదైంది (మిల్లీమీటర్లలో) :** ముర్షిదాబాద్ 50.0, తార్నాక 49.8, కావడి గూడ 46, జూబ్లీహిల్స్ 41.5, ముర్షీదాబాద్ 41.3, ఉస్మానియా యూనివర్సిటీ 40.3, బోవెన్‌పల్లి 39.8, బోరబండ 39.0, బోవెన్‌పల్లి (ఫతెనగర్) 38, తుర్కయాంజల్ 37.8, కావడిగూడ (కమ్యునిటీ హాల్) 37, మియాపూర్ 36.5, అమీర్‌పేట్ 35.5, మెట్టుగూడ 35.5, గోల్కొండ 35.3, శేరిలింగంపల్లి 34.8, యూసఫ్‌గూడ 34.8, మూసాపేట 34.5, నాచారం 34.5, కప్ర 34.5, కీసర 34.3, కూకట్‌పల్లి 34, కావడిగూడ 34, అమీన్‌పూర్ 34, శంషాబాద్ 33.8, మూసాపేట (ఈఎస్ఎస్ బాలానగర్) 33.5, సికింద్రాబాద్ 33.5, మారేడ్‌పల్లి 33.3, ముషీరాబాద్ 33.3.

**ట్రాఫిక్‌జామ్‌లో ఐటీ కారిడార్ :** మాదాపూర్, గచ్చిబౌలి రాయదుర్గం ప్రాంతాల్లో సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. వాన నీటితో రోడ్లు మునగడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మాదాపూర్, కేపీహెచ్‌బీ మార్గంలో, మాదాపూర్ ఐకియా బయోడైవర్సిటీ మార్గంలో గచ్చిబౌలి రాయదుర్గం మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులాయి. కిలోమీటర్ దూరానికి గంట సమయం పట్టింది.

**రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం :** మరోవైపు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. కామారెడ్డి జిల్లా మక్దుంపూర్‌లో అత్యధికంగా 7 సెం.మీ వర్షపాతం నమోదైంది. జుక్కల్ (కామారెడ్డి) 6.5, హీరాపూర్‌లో (ఆదిలాబాద్) 6 సెం.మీ, తాంసీ (ఆదిలాబాద్) 5.8, ముషీరాబాద్‌లో (హైదరాబాద్) 5 సెం.మీ, హన్మాపూర్ (యాదాద్రి) 4.2, మోమిన్‌పేటలో, (వికారాబాద్) 4 సెం.మీ, కొమ్ములవంచ (మహబూబాబాద్) 4, చెన్నారావుపేటలో (వరంగల్) 3.9 సెం.మీ వర్షపాతం నమోదైంది.

## గురువు రూపంలో మానవ మృగం

నేరస్తులకు చట్టాలపై ఎలాంటి భయం లేకపోవడం వల్లే ఇలాంటి ఆగడాలు శృతిమించుతున్నాయి. తాజాగా వరంగల్ జిల్లాలో ఓ ఉపాధ్యాయుడు కామంతో కళ్లు మూసుకుపోయి ఏకంగా నాలుగేళ్ల పసికందుపై అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన వాడే పశువులా మారిన తీరు అందరినీ తీవ్ర విస్మయానికి గురి చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలానికి చెందిన తాటికాయల భాస్కర్ (50) జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇతడికి ఇద్దరు భార్యలు ఉన్నారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. వారు కూడా ఇప్పటికే ఇంటర్ చదువు పూర్తి చేసి ఉన్నత చదువులు చదువుతున్నారు. వయసులో తన మనవరాళ్లంత ఉండే పసిపిల్లల పట్ల ఎంతో ఆప్యాయంగా ఉండాల్సిన వయసులో అతడి బుద్ధి వక్రించింది.

ఎదిగిన పిల్లలు, ఇద్దరు భార్యలు ఉన్నప్పటికీ అతడిలోని కామ పిపాసి నిద్రలేచింది. ఈ నెల 26వ తేదీన సెలవు దినం కావడంతో ఉపాధ్యాయుడు భాస్కర్ ఇంట్లోనే ఉన్నాడు. ఆ రోజు ఉదయం అతడి మొదటి భార్య వ్యవసాయ పనులకు వెళ్లగా, పిల్లలు ఏదో పని మీద బయటకు వెళ్లారు. రెండో భార్య వేరే గ్రామంలో నివాసం ఉంటోంది. ఇంట్లో ఎవరూ లేని ఒంటరి సమయం చూసి భాస్కర్ వెకిలి వేషాలు మొదలుపెట్టాడు. సరిగ్గా అదే సమయంలో తన ఇంటి ఎదురుగా ఆడుకుంటున్న నాలుగేళ్ల పసికందును గమనించాడు. ఎవరూ లేని అదను చూసుకున్న ఆ కీచకుడు ఆ పసిమొగ్గను చిదిమేయాలని కుట్ర పన్నాడు. మధ్యాహ్న సమయంలో చాక్లెట్ కొనిస్తానని ఆశ చూపి ఆ అమాయకపు చిన్నారిని మెల్లగా తన గదిలోకి తీసుకెళ్లాడు. పసిదాని చేతకానితనాన్ని ఆసరాగా చేసుకుని తన కామవాంఛ తీర్చుకునేందుకు బరితెగించాడు. అప్పటివరకు తన కళ్లెదుటే బయట ఆడుకుంటున్న కూతురు ఎంతసేపటికీ కనిపించకపోవడంతో ఆ తల్లి తీవ్రంగా కంగారుపడింది. ఇరుగుపొరుగు ఇళ్లల్లో చుట్టుపక్కల అంతా వెతుకుతూ చివరికి ఎదురుగా ఉన్న ఉపాధ్యాయుడి ఇంట్లోకి వెళ్లి చూసింది. అక్కడ ఎదురైన దారుణమైన దృశ్యం చూసి ఆ తల్లి గుండె ముక్కలైంది.

తన నాలుగేళ్ల పసికూన వివస్త్రగా ఉండటం, ఉపాధ్యాయుడు భాస్కర్ అర్ధనగ్నంగా కనిపించడం చూసి తీవ్ర షాక్‌కు గురైంది. భయంతో గట్టిగా కేకలు వేస్తూ స్థానికులను అప్రమత్తం చేసింది. వెంటనే తన భర్తకు ఫోన్ చేసి జరిగిన ఘోరాన్ని వివరించింది. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న బాలికను అడగగా జరిగిన దారుణాన్ని ఆ చిన్నారి తల్లికి పూసగుచ్చినట్లు వివరించింది. ఈ దారుణ ఘటన గురించి తెలుసుకుని తీవ్ర ఆగ్రహానికి గురైన చిన్నారి కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే వర్ధన్నపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. నిందితుడు భాస్కర్‌పై కఠినమైన పోక్సో (POCSO) చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు లోతైన దర్యాప్తు ప్రారంభించారు. సమాజంలో గురువు స్థానం ఎంతో పవిత్రమైనది. అలాంటి ఉన్నతమైన వృత్తిలో ఉంటూ పసికందుపై లైంగిక దాడికి పాల్పడటం సభ్యసమాజం తలదించుకునేలా చేసింది. దర్యాప్తు సంస్థలు, కోర్టులు ఇలాంటి కేసుల్లో ఏమాత్రం జాప్యం చేయకుండా సత్వరమే కఠిన తీర్పులు వెలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పసిదాని జీవితాన్ని నాశనం చేసిన కీచకుడిని ఉరితీయాలని స్థానికులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

## 13 మందిపై సీబీఐ ఛార్జ్‌షీట్

ప్రస్తుతం నిందితులంతా జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నట్లు సీబీఐ విచారణ బృందం పేర్కొంది. ఇక కేంద్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఈ కేసుపై విచారణ చేపట్టనుంది. ఇక నీట్ పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3 న నిర్వహించిన నీట్ యూజీ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేసింది. ఆ తర్వాత జూన్ 21న తిరిగి నిర్వహించింది. ఇక నీట్ పేపర్ లీక్ అంశంపై కేంద్ర విద్యాశాఖ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా సీబీఐ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ నీట్ పేపర్ లీక్ కు బాధ్యులుగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ దాదాపు నెల రోజుల పాటు నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నిరసనల్లో భాగంగా పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చింది. ప్రధాన్ రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో ప్రహ్లాద్ జోషీని కేంద్రం నియమించింది.

# చేతుల్లో చరవానీలు..

## కనుమరుగవుతున్న మానవ సంబంధాలు..

**శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుందని సంతోషపడాలా..? సమయాన్ని వృధా చేస్తూ సెల్ ఫోన్లు రీల్స్ చూస్తూ మానవ సంబంధాలను మరచిపోతున్నారని బాధపడాలా..? చిన్న పెద్ద తేడా లేక సెల్ఫోన్ తో చెలగాటాలు ఆడుతున్న యువత? కంటి చూపు మందగించి బుద్ధి మాధ్యం పెరిగిపోయి రేపటి తరం అవిటిదైపోదా..?**

**బాధ్యత ఎవరిది..? తప్పు ఎక్కడ జరుగుతుంది..? బస్సు ఎక్కుతున్న ఆడ, మగ, చిన్న, పెద్ద తేడా లేకుండా సెల్ఫోన్లో రీల్స్ చూస్తూ తోటి వారికి ఇబ్బంది కలిగించడం వారి అవివేకానికి నిదర్శనంగా మారుతుంది...**



**జయభేరి, హైదరాబాద్ :**

దేశం 4g, 5g నెట్వర్క్ తో ముందుకు పోతుంది. ఒకవైపు శాస్త్ర సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలవడానికి మానవ ప్రయోగాలు ఎన్నో చేస్తున్నాయి.. ఇదంతా రూపాయికి ఒక వైపు కనిపిస్తుంటే.. ఇంకోవైపు నేటి యువత సెల్ ఫోన్ తో జీవితాన్ని గడిపేస్తున్న ఘటనలు ఎన్నో కనిపిస్తున్నాయి. ప్రతి ఇంట్లో ఉండే ఈ సమస్య ఇప్పుడు రోజురోజుకు పెద్ద తలనొప్పిగా మారిపోతుంది.. వయసుతో నిమిత్తం లేకుండా సెల్ఫోన్ వాడుతున్న యువత ప్రతి ఇంట్లో నలుగురు ఉంటే నలుగురికి ఫోన్ ఉండే అవకాశం ఉన్న ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు సెల్ ఫోన్లో ఆటలో పాటలు రీల్స్ ఇలా చూస్తూ కాలాన్ని బుద్ధిని తమకు తామే పాడు చేసుకుంటున్నారు. అవసరం ఉండి వాడేవాళ్లు కొంతమంది అయితే అవసరం లేకున్నా సెల్ ఫోన్ పట్టుకొని ఈ ప్రపంచాన్ని మరిచిపోయి కళ్ళు కూడా పాడైపోయి అద్దాలు పెట్టుకొని మరీ చూస్తున్న యువత లేకపోలేదు. ఒకవైపు యువత స్కిల్ డెవలప్మెంట్ తో ముందుకు పోవాలని ఉరకలు వేస్తున్న తరుణంలో మరొక వర్గం యువత నూటికి 98% యువత సెల్ ఫోన్ లో విచ్చలవిడిగా సమయాన్ని పాడు చేస్తూ కాలాన్ని గడిపేస్తున్నారు.. వాస్తవానికి నేటి సమాజంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువగా పెరిగిపోవడం దానికి తోడు రీఛార్జ్ చేసుకుని సమయాల్లో నెట్ సౌకర్యం రీఛార్జితో ముడి పడిపోవడం టెలికాం సంస్థల వక్ర బుద్ధికి నిదర్శనంగా మారిపోయింది.. ఎందుకంటే టెలికాం రంగ సంస్థలు మనిషిని తన వైపు తిప్పుకునే విధంగా గతంలో రీఛార్జి చేసుకునేందుకు తక్కువ అమౌంట్ను అందించి అలవాటు చేసిన మొబైల్ సంస్థలు వాటికి తోడు నెట్వర్క్ సంస్థలు రాను రాను రీఛార్జి తో పాటు నెట్వర్క్ ను ముడి పెట్టడం వల్ల ప్రతి వారు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ వాడుతూ కాలాన్ని పాడుచేస్తూ తమ ఆరోగ్యాన్ని ఆలోచనను బుద్ధిని పాడు చేసుకుంటున్నారు..

**కరోనా మహమ్మారి పుణ్యమా అని ప్రతివారికి సెల్ ఫోను లో చదువును అందించే ప్రక్రియను అలవాటు చేసుకున్న సమాజం ఇప్పుడు అదే సెల్ఫోన్తో ఎన్నో అనర్థాలకు తావు కల్పించే విధంగా యువత సెల్ ఫోన్కు అలవాటు పడి తమ జీవితాలను తామే బుగ్గిపాలు చేసుకుంటున్నారు.. ఒక్కొక్క కుటుంబాల్లో నాకు ఫలానా కంపెనీ సెల్ఫోన్ కావాలని సూసైడ్ చేసుకున్న దాఖలాలు కూడా మనం వినే ఉంటాం.. ప్రతి ఇంట్లో ఉన్న యువత సోషల్ మీడియా పుణ్యమా అంటూ రీల్స్ చేయడం తదేకంగా రీల్స్ చూస్తూ ఉండడం పనికిరాని విషయాలను అన్ని మెదడులో పెట్టుకొని ఆలోచన జ్ఞానాన్ని తమకు తామే పాడు చేసుకోవడం తెలియకుండా వారి జీవితాన్ని వారే నాశనం చేసుకోవడం నిత్యం మనం చూస్తున్నాం.. అంతెందుకు బస్సుల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరు ఆడ మగ చిన్న పెద్ద తేడా లేకుండా**



కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు,
బెస్ట్ ఆడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత

**ప్రతివారు సెల్ఫోన్లో రీల్స్ చూస్తూ అనేకమైన శబ్దాన్ని బయటికి వినిపిస్తూ రాక్షస ఆనందాన్ని పొందుతూ ఉన్న సందర్భాల్లో ప్రతిరోజు నిత్యం చూస్తూనే ఉన్నాం... కనీసం పక్కవారికి ఇబ్బంది కలుగుతుందన్న కనీస జ్ఞానం కూడా లేకపోవడం మనుషుల్లో మానవత్వం కూడా కనుమరుగైపోతుండడానికి నిదర్శనంగా మారుతుంది..**

మానవ సంబంధాలు కనుమరుగవుతున్న ఈ సమాజంలో సెల్ ఫోన్ యొక్క అవసరం లేకున్నా మరి కావాలని వాడుకునే అధ్వాన్నస్థితికి చేరుకున్న యువతను చూస్తుంటే ఈ దేశం పూర్తిగా అభివృద్ధి రగంలో ముందుకు పోతుంది అని అనుకోవడం కంటే దిగజారిపోతుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.. ఒకవైపు యువత శాస్త్ర సాంకేతిక రంగాన్ని ఉపయోగిస్తూ భారతదేశ యుద్ధ సమయంలో డ్రోన్లను తయారు చేసే యువత ఒకవైపు కనిపిస్తుంటే.. ఇంకోవైపు యువత చదువుకున్న చదువును పక్కనపెట్టి తదేకంగా రీల్స్ను సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలు చూస్తూ తమను తామే మరిచిపోతూ చదివే చదువును కూడా పక్కనపెట్టి 24 గంటలు ఫోన్స్ వాడడం పరిపాటిగా మారిపోతుంది.. మరి కొంతమంది పిల్లలు గేమ్స్ ను వాడుతూ సమయాన్ని డబ్బును వృధా చేసుకుంటూ కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులను కలగజేస్తూ కుటుంబాలు ఆత్మహత్య చేసుకోవడానికి కారణం అవుతున్న సంఘటనలు కూడా అనేకం వినబడుతూనే ఉన్నాయి... దీనికి ప్రధాన కారణం సెల్ ఫోన్ వాడకం చదువుతూ ముడిపడి ఉండడం మాత్రమే... సెల్ ఫోన్ వల్ల ఉపయోగాలు ఎన్ని ఉన్నాయో అనర్థాలు అంతకంటే ఎక్కువగా ఉన్న ఈనాటి యువత సెల్ ఫోన్ వాడకం అనర్థాలకి ఎక్కువగా ఉపయోగిస్తున్నట్లుగా అనేక పరిశోధనలో వెల్లడవుతోంది.. ఇది ఇలాగే కొనసాగితే మానవ సంబంధాలు సమాజంలో కనుమరుగైపోవడం కచ్చితంగా జరుగుతుంది..

**ఓ యువత మేలుకో నీ దేశాన్ని ఏలుకో అన్న స్వామి వివేకానంద మాటలు పరిహాసమై ఓ యువత మేలుకో సెల్ఫోన్తో ఆడుకో అన్న విధంగా మారిపోతుంది.. ఇది ఇలాగే కొనసాగితే మానవ జీవన విధానంలో మనిషి మనుగడ పూర్తిగా యాంత్రిక జీవనం అవ్వడానికి మరి ఎంతో దూరం ఉండదు... చదువుతోపాటు సంస్కారం మాట మర్యాద వ్యక్తిత్వం ఈ మూడు ఈనాటి చదువుల్లో కనిపించకపోవడం మనం చూస్తున్నాం.. దానికి తోడు సోషల్ మీడియాలో సెల్ ఫోన్తో రీల్స్ చేయడం సెల్ఫీలు దిగడం అలవాటు చేసుకుని ఒక్కొక్కసారి ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి కారణమవుతోంది.. సెల్ ఫోన్ తో ఉపయోగాలు ఉన్నప్పటికీ వాటి వల్ల అనర్థాలను అధిగమిస్తే జీవితం సుఖమంతం అవుతుంది. అంతేకానీ అనర్థాలకు ఉపయోగిస్తూ కాలాన్ని ఆరోగ్యాన్ని పాడు చేసుకుని విధంగా యువత సెల్ఫోన్ వినియోగాన్ని తగ్గించాలి. చదువుకునే విషయంలో వాడుకొని తిరిగి ఇంటి పని మానవ సంబంధాలను మెరుగుపరిచే విధంగా పుస్తకాలు చదువుకోవడం అలవాటు చేసుకోవాలి. అంతేకానీ నెట్టు ఫ్రీగా ఉంది అని చెప్పి ఎంతోమంది రీల్స్ చూస్తూ ఇంట్లో అనేక గొడవలకు కూడా కారణ భూతంగా మారుతుంది.. ఇది ఇలాగే కొనసాగితే మనిషి మను కూడా యాంత్రిక జీవనంగా మారిపోవడం తథ్యం..**

## దేశంలోనే తొలి క్యాన్సర్ పరిశోధనా కేంద్రం

అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము క్యాన్సర్ రోగుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ , నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ , ఆధునిక జన్యుచికిత్సా విధానాల్ని వినియోగించి కాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది. ఊపిరితిత్తుల కాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటం తో పాటు ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది.

ప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఫార్మా, బయో టెక్నాలజీ రంగాల్లో క్వాంటం పరిశోధనలు జరగాల్సి ఉందని సీఎం సూచించారు. కాలుష్యం లాంటి బాహ్య కారణాల వల్ల కూడా ప్రమాదకరమైన కాన్సర్ బారిన పడుతున్నారని... ముందే గుర్తించి చికిత్సలు అందించటం ద్వారా రోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సీఎం సూచించారు. ఏపీలో సంజీవని ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ప్రతీ పౌరుడి హెల్త్ ప్రొఫైల్ ను డిజిటల్ రికార్డులుగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వైద్యారోగ్య రంగంలో మరింత వేగంగా ట్రాన్సఫర్మేషన్ జరగాల్సి ఉందని తెలిపారు. కేన్సర్ తో పాటు ఇతర వ్యాధులపై కూడా అమరావతి క్వాంటం వ్యాలీ నుంచి విస్తృతంగా పరిశోధనలు జరగాలని అన్నారు.

## పరారీలో ఉన్న ట్రైనీ ఐపీఎస్ అరెస్ట్

రాజేంద్రనగర్‌లోని ప్రతిష్ఠాత్మక సర్దార్ వల్లభభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న కర్ణాటకకు చెందిన మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఉదయ్ కృష్ణారెడ్డి తనను శారీరకంగా, లైంగికంగా వేధిస్తున్నాడంటూ అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు జూన్ 23 నుంచి తనకు అసభ్యకర మెసేజ్‌లు పంపాడని పేర్కొన్నారు. ఆపై జూలై 8న గదిలోకి లాకెళ్లి ఫోన్ పాస్‌వర్డ్ చెప్పాలని బెదిరించాడని.. జూలై 9న గదిలో బంధించి, జుట్టు పట్టుకుని దాడి చేసి, మెడపై కత్తి పెట్టి బెదిరించాడని ఆరోపించారు. జూలై 10న తన ప్రైవేట్ వీడియోలు తీసి, వాటిని తన భర్తకు పంపిస్తానంటూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్లు 74, 75, 77, 315(2)తో పాటు ఐటీ చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేశారు. నిందితుడు గతంలోనూ సహచర ఐపీఎస్‌లతో అమర్యాదగా ప్రవర్తించేవాడని, వాట్సప్ గ్రూపుల ద్వారా కొందరిని వేధించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణా రెడ్డిని నేషనల్ పోలీస్ అకాడమీ అధికారులు తాత్కాలికంగా సస్పెండ్ చేసి అకాడమీ నుండి పంపించివేశారు. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రంగంలోకి దిగిన ప్రివిలేజ్ కమిటీ.. సీసీటీవీ దృశ్యాలు, ఇతర కీలక ఆధారాలను సేకరించి విచారించిన అనంతరం ఆయనపై వచ్చిన ఆరోపణలు నిజమేనని నిర్ధారించి ఈ తక్షణ సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది. తర్వాత ఆయన ఆత్మహత్యాయత్నం చేసినట్లుగా డ్రామా ఆడారు. అధికంగా మద్యం సేవించి స్పృహతప్పిపడిపోయారు. సూసైడ్ నోట్ రాసినట్లుగా ఓ రెండు పేజీలు రాసి.. ఆమెతో వివాహేతర బంధం ఉందన్నట్లుగా ప్రచారం చేశారు. ఆయన డిశ్చార్జ్ అయిన తర్వాత కనిపించకుండా పోయారు. రెండు రోజుల పాటు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు. అయితే ఆయన ఏపీ నుంచి హైదరాబాద్ కు వస్తున్నట్లుగా సమాచారం రావడంతో మిర్యాలగూడ వద్ద అదుపులోకి తీసుకున్నారు.

## న్యూజెర్సీ రోడ్డు ప్రమాదంలో దీపారెడ్డి అనే మహిళ మృతి



**జయభేరి, హైదరాబాద్, జూలై 28 :**

అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దీపారెడ్డి (44) దుర్మరణం చెందారు. ఆమె రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందినవారు. దీపారెడ్డి తన భర్త రామకృష్ణారెడ్డితో కలిసి న్యూజెర్సీలో నివాసముంటున్నారు. దంపతులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడ్డారు. వీరు ప్రయాణిస్తున్న కారు సిగ్నల్ వద్ద వేచి ఉన్న సమయంలో, వేగంగా వచ్చిన మరొక వాహనం వీరి కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దీపారెడ్డి ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు.సంతోషంగా జీవిస్తున్న కుటుంబంలో ఒక్కసారిగా తీవ్ర విషాదం అలముకోవడంతో స్వగ్రామం ఆకుతోటపల్లిలోనూ, బంధువుల్లోనూ విషాదం నెలకొంది. ఈ ప్రమాదంపై న్యూజెర్సీ స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దీపారెడ్డి భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకవచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# జెన్‌జీల మాటున కంత్రిగాళ్లు..

- జంతర్ మంతర్ నిరసనల్లో హత్యలు, అత్యాచార నిందితులు
- ఫేస్ రికగ్నిషన్ ద్వారా 2,873 మంది గుర్తింపు
- హింసాత్మక ఘటనలపై సీసీటీవీ ఆధారాలు
- దర్యాప్తు కొనసాగుతోంది.. పలు కోణాల్లో విచారణ

**జయభేరి, న్యూఢిల్లీ:**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై జరిగిన నిరసనలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. అయితే ఈ ఆందోళనలకు సంబంధించి భద్రతా సంస్థలు చేపట్టిన సాంకేతిక విశ్లేషణలో మరింత సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జూలై 20 నుంచి 25 వరకు జంతర్ మంతర్ పరిసరాల్లో జరిగిన ఆందోళనల సమయంలో రికార్డైన సీసీటీవీ దృశ్యాలు, హైరిజల్యూషన్ కెమెరాల వీడియోలను పోలీసులు విశ్లేషించారు. వాటిని ఇప్పటికే పోలీసుల వద్ద ఉన్న నేరస్థుల డేటాబేస్‌తో సరిపోల్చగా మొత్తం 2,873 మంది క్రిమినల్ రికార్డు కలిగిన వ్యక్తులు ఉన్నట్లు గుర్తించినట్టు అధికారులు తెలిపారు. వీరిలో 989 మందిపై తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులు నమోదై ఉన్నాయని సమాచారం. హత్య, అత్యాచారం, హత్యాయత్నం, అపహరణ, దోపిడీ, పోక్సో చట్టం, ఆయుధాల చట్టం కింద నమోదైన కేసుల్లో నిందితులు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



### తీవ్రమైన నేరాల కేసుల్లో ఉన్నవారూ నిరసనల్లో పాల్గొన్నారా?

పోలీసుల విశ్లేషణ ప్రకారం, గుర్తించిన వ్యక్తుల్లో 101 మందిపై హత్య కేసులు, 61 మందిపై అత్యాచార కేసులు, 62 మందిపై హత్యాయత్నం, 284 మందిపై దోపిడీ, 229 మందిపై ఆయుధాల చట్టం, 25 మందిపై లైంగిక వేధింపుల కేసులు, 19 మందిపై కిడ్నాప్ కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు. కొంతమందిపై ఒకటి కంటే ఎక్కువ కేసులు కూడా ఉన్నాయని, కొందరు పలుమార్లు నిరసన ప్రదేశానికి వచ్చినట్లు సీసీటీవీ విశ్లేషణలో గుర్తించినట్టు అధికారులు తెలిపారు. ఈ అంశం దర్యాప్తులో కీలకంగా మారింది.

నిరసనల సమయంలో కొందరు ఆందోళనకారులు హింసకు పాల్పడినట్లు సీసీటీవీ దృశ్యాలు సూచిస్తున్నాయని పోలీసులు తెలిపారు. బారికేడ్లను ధ్వంసం చేయడం, పోలీసులపై రాళ్లు రువ్వడం, ప్రభుత్వ వాహనాలను ధ్వంసం చేయడం, కొన్ని వాహనాలకు నిప్పు పెట్టే ప్రయత్నాలు చేయడం వంటి ఘటనలు వీడియోల్లో నమోదైనట్లు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో పెప్పర్ స్ప్రే ఉపయోగించడం, బస్సుల టైర్లను పంక్చర్ చేయడం వంటి సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనల్లో దాదాపు 200 మంది పోలీసు సిబ్బంది గాయపడినట్లు సమాచారం.

### నిఘా వ్యవస్థ ఎలా పనిచేసింది?

జంతర్ మంతర్ పరిసరాలతో పాటు ఢిల్లీ నగరంలోని కీలక కూడళ్లు, ప్రవేశ మార్గాలు, ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్ల వద్ద పోలీసులు అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ద్వారా సేకరించిన ముఖచిత్రాలను ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ సహాయంతో విశ్లేషించారు. తర్వాత వాటిని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన నేరస్థులు, హిస్టరీ షీటర్లు, పరారీలో ఉన్న నిందితుల డేటాతో సరిపోల్చి పరిశీలించారు. ఈ ప్రక్రియలోనే పెద్ద సంఖ్యలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు నిరసనల్లో పాల్గొన్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

పోలీసుల సమాచారం ప్రకారం, గుర్తించిన వ్యక్తుల్లో చాలామంది ఈశాన్య ఢిల్లీ, ఆగ్నేయ ఢిల్లీ ప్రాంతాలకు చెందినవారని ప్రాథమికంగా తేలింది. వీరు స్వచ్ఛందంగా నిరసనల్లో పాల్గొన్నారా? లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సమీకరించారా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. అలాగే సామాజిక మాధ్యమాల ద్వారా ఏమైనా ప్రేరేపిత ప్రచారం జరిగిందా? హింసాత్మక ఘటనలకు ముందస్తు ప్రణాళిక ఉందా? అనే అంశాలపైనా విచారణ సాగుతోంది. జూలై 20 నుంచి జరిగిన అల్లర్లలో గుర్తించిన వ్యక్తుల పాత్ర, వారి మధ్య ఉన్న సంబంధాలు, ఇతర సంస్థలతో ఏమైనా అనుబంధాలు ఉన్నాయా అనే అంశాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.



## భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

- ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను సందర్శించిన అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, పోగుల దిలీప్ రెడ్డి
- ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఓటర్ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి
- నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ పారములు పూర్తి చేయాలని సూచన

**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, తదితరులు భీమ్ రెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లోని ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఎస్ ఐ ఆర్ ఫారం లు అందించారు. అనంతరం ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నిర్ణీత సమయంలో సమర్పించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు రాకేష్, అనిత ,సుశీల, బాబు, నరేందర్, బి ఎల్ ఏ లు, డివిజన్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**జయభేరి, యాదగిరిగుట్ట, జులై 28:**

ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో అనేక మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్టలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా జెన్ జీని చేయాలని ,విద్యా శాఖకు ఇప్పటికీ మంత్రిని నియమించకపోవడం సిగ్గు చేటు అన్నారు. రేవంత్ రెడ్డి పేపర్ లీకు రెడ్డిగా మారారని,విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతూన్నారని, మండలానికొక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాననే హామీని తుంగలో తొక్కారన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చకపోతే విద్యార్థులే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిజేపి పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, మండల మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి సత్యనారాయణ, జిజేపి నేతలు ఆకుల చంద్రమౌళి, భువనగిరి శ్యాంసుందర్, బెల్లిదే అశోక్, మందోజి నరేష్, పలుగుల సురేష్, బోడ సురేష్, గోపగాని ప్రసాద్, ఆవుల సత్యనారాయణ, ప్రభాకర్, ఆలేటి కర్ణ, బుజ్జి బాబు, రంగ సత్యం, బండి మహేష్, జిల్లా భానుచందర్, జోగు మహేష్, ఆకుల దేవేందర్, వినోద్, సుదగాని శివ, సాయి, గాదె వంశీ, శివరాత్రి వంశీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతంపై దృష్టి

- పార్టీ శ్రేణులకు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి పిలుపు



**జయభేరి, యాదగిరిగుట్ట, జూలై 28 :**

యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయిపల్లి గ్రామంలో జిజేపి పార్టీ మండల అధ్యక్షులు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. బిజెపిని బూత్ స్థాయి నుంచి పటిష్ట పరచాలని పార్టీ బలో పేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు గుంటిపల్లి సత్యనారాయణ, జిజేపి జిల్లా కార్యవర్గం సభ్యులు దొంత భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంధమల్ల మహేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు కొత్తపల్లి రమేష్, బండి మహేష్, జోగు మహేష్, బండికింది సాయి కుమార్,నల్ల పోశెట్టి, భోగ ఉదయ్, బరిగే యాకూబ్, గౌటి పోషయ్య, బిక్షం, గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు మరమత్ పనులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని 9 వార్డ్ హనుమాన్ నగర్ కౌన్సిలర్ ముఖ్య సలహాదారులు ముత్యాల రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డ్రైనేజీలు మరమత్ పనులు చేయడం మరియు పరిశుభ్రం చేయడం జరిగినది. కౌన్సిలర్ ముఖ్య సలహాదారులు ముత్యాల రవికుమార్ యాదవ్ నేరుగా మున్సిపల్ సిబ్బందితో చర్యలు చేపట్టడం జరిగింది. వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది, గుండాల వెంకట్ యాదవ్, తదితరులు ఉన్నారు.



## నేడు దేవరకద్ర కు తీన్మార్ మల్లన్న రాక

- దేవరకద్రలో భారీ ఏర్పాట్లు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న బుధవారం వస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీనివాస గార్డెన్ లో జరుగు సభలో ఆయన పాల్గొంటారు. దీనికిగాను దేవరకద్ర లో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘువీర వర్మ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటిసారిగా దేవర కద్ర కు తీన్మార్ మల్లన్న వస్తుండడంతో పెద్ద ఎత్తున బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటలకు దేవరకద్ర కు వచ్చే తీన్మార్ మల్లన్నను ఘనంగా స్వాగతం పలుకుతారు. అనంతరం అక్కడి నుండి ఊరేగింపుగా తీన్మార్ మల్లన్న స్థానిక శ్రీనివాస గార్డెన్ కు చేరుకుంటారు. అక్కడ రఘువీరవ వర్మ ఆధ్వర్యంలో జరుగు సభలో కార్యక్రమాన్ని ఉద్దేశించి తీన్మార్ మల్లన్న ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా పలువురు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో రాజ్యాధికార పార్టీ లో చేరుతారని రఘువీర వర్మ తెలిపారు.

## తీన్మార్ మల్లన్న సభను విజయవంతం చేద్దాం

- టీ ఆర్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘువీర వర్మ



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించే తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న సభను విజయవంతం చేద్దామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘువీర వర్మ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి నేరుగా తీన్మార్ మల్లన్న మహబూబ్ నగర్ మీదుగా దేవరకద్రకు చేరుకుంటారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికి స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్తామన్నారు. అనంతరం అక్కడ జరుగు సభలో కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తీన్మార్ మల్లన్న సభను విజయవంతం చేయాలని రఘువీర వర్మ కోరారు.

## హైడ్రా విషయంలో అస్సలు తగ్గేదేలే లేదు

- హైడ్రా లక్ష్యం ప్రజా ఆస్తుల పరిరక్షణే
- హైకోర్టు ఉత్తర్వులను అధ్యయనం చేసిన తర్వాతే తదుపరి నిర్ణయం
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కొత్త విధానం
- పరీక్షల భద్రత, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి
- తప్పుడు ప్రచారాలపై సీఎం రేవంత్ ఆగ్రహం

**జయభేరి, హైదరాబాద్ :**



తెలంగాణలో ప్రభుత్వ భూములు, చెరువులు,నాలాలు,పార్కులను ఆక్రమణల నుంచి కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటు వెనుక ఉద్దేశం చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమణల నుంచి కాపాడటమేనని సీఎం వివరించారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని చెప్పారు. ఈ విషయంలో పేదలు, ధనికులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు అనే తేడా ఉండదని స్పష్టం చేశారు. గతంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఆక్రమణలను ప్రస్తావిస్తూ, పేరుపలుకుబడి ఉన్న వ్యక్తులు కూడా నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని వెల్లడించారు. హైకోర్టు ఉత్తర్వులను అధ్యయనం చేసిన తర్వాతే తదుపరి నిర్ణయం. హైడ్రాకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం పూర్తిగా పరిశీలిస్తోందని సీఎం తెలిపారు. న్యాయస్థానం సూచించిన ప్రతి అంశాన్ని విశ్లేషించిన తర్వాతే తదుపరి కార్యాచరణను ఖరారు చేస్తామని చెప్పారు. రాష్ట్ర పరిపాలనలో అధికారుల నియామకాలు, బాధ్యతల కేటాయింపు వంటి అంశాలు ప్రభుత్వ అధికార పరిధిలోనే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా అమలు వల్ల ప్రజా ప్రయోజనాలు కాపాడుతున్నామని, అందుకే ఈ వ్యవస్థకు విస్తృత స్థాయిలో మద్దతు లభిస్తోందని అభిప్రాయపడ్డారు.

హైడ్రా చర్యలను దెబ్బతీయడానికి కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో అసత్య సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు. అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలకు పాల్పడినవారే హైడ్రాపై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కొందరు కోర్టును కూడా తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం ప్రారంభించిన సంస్కరణలు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. హైడ్రా కమిషనర్‌గా కొనసాగుతున్న ఎ.వి. రంగనాథ్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి, ఆయన స్థానంలో మరో అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు సోమవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పదేపదే పట్టించుకోకుండా వ్యవహరించడం అత్యంత ఆందోళనకరం అని కోర్టు పేర్కొంది. ఇటువంటి వైఖరి చట్టబద్ధ పాలనకు విఘాతం కలిగించే అవకాశముందని, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలను నిరంతరం ఉల్లంఘించే అధికారి కీలక పదవిలో కొనసాగడం సముచితం కాదని స్పష్టం చేసిన ధర్మాసనం, అలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రస్తుత పరిస్థితుల్లో కోర్టు ధిక్కరణకు పాల్పడిన అధికారులపై కఠిన శిక్షలను సిఫార్సు చేయడం మినహా మరో మార్గం కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం వెల్లడించారు. ఇకపై ఏ విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు అయినా అదే ఏడాదిలో చెల్లించే విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇందుకోసం రూ. 2,200 కోట్లు కేటాయించి, అర్హులైన విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేసే విధానాన్ని తీసుకొస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన భారీ బకాయిలను కూడా దశలవారీగా క్లియర్ చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతికతతో కూడిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఒకవైపు ప్రజా ఆస్తుల పరిరక్షణ, మరోవైపు విద్యా వ్యవస్థలో పారదర్శకత పెంపు వంటి అంశాల్లో ప్రభుత్వం సంస్కరణలను నిరంతరం కొనసాగిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు

- హాజరైన ఎమ్మెల్యే సోదరుడు డు భాస్కర్ రెడ్డి
- కమిటీని త్వరలో అధికారికంగా ప్రకటించనున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**




మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ లో మంగళవారం లాల్ కోట కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని త్వరలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అధికారికంగా ప్రకటించనున్నారు.

గ్రామ కమిటీ ఏర్పాటు సమావేశానికి మ ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, టి.వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, లాల్ కోట గ్రామ సర్పంచ్ గోపాల్, ఉపసర్పంచ్ రవికుమార్, ఎద్దుల మధు, మైనార్టీ నాయకులు జహంగీర్, మోయిన్, సీనియర్ నాయకులు నర్సింలు, కృష్ణయ్య, రాజారెడ్డి, మైబు, ఇమ్రాన్, వెంకటేష్, లింగం, వీరాంజ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సోదరుడ్ని కలిసిన చందు గౌడ్

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సోదరుడు జి.భాస్కర్ రెడ్డిని మంగళవారం దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చందు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్న చింతకుంట మండలం దమగ్నపూర్ లో భాస్కర్ రెడ్డి ని చందు గౌడ్ కలవడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సందర్భంగా ఆయనతో చందూ గౌడ్ చర్చించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన కార్యకర్తలు అందరికీ ప్రాధాన్యత ఉంటుందని భాస్కర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు చందు గౌడ్ తెలిపారు.పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధాన పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కూడా భాస్కర్ రెడ్డి తెలిపినట్లు ఆయన తెలిపారు. పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధాన పాత్ర పోషించిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకుంటామని భాస్కర్ రెడ్డి తెలిపినట్లు చందు గౌడ్ తెలిపారు.

## ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలి

- **తహశీల్దార్ కు బిజెపి వినతి పత్రం అందజేత**



**జయభేరి, దేవరకద్ర :**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన (పంటల బీమా పథకం) పథకాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని తహసీల్దార్ కు మంగళవారం బిజెపి దేవరకద్ర మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు యజ్ఞభూపాల్ రెడ్డి, దేవన్నసాగర్, బిజెపి శేఖర్, కేపిఆర్ యువసేన అధ్యక్షుడు రాజు, మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాచాల రాజు, నాగిరెడ్డి, శ్రీశైలం, చారి, శివారెడ్డి, మండ్ల వెంకటేష్, కురువరాజు, అరుణ్ కుమార్, గుజ్జుల కురుమన్న, సమీర్ లతో పాటు మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డికి ఎమ్మెల్యే జిఎంఆర్ ఘన నివాళి



**జయభేరి, దేవరకద్ర :**

హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని స్ఫూర్తి స్థల్ లో ఉన్న కేంద్ర మాజీ మంత్రి, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన మహానేత స్వర్గీయ ఎస్.జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి వేడుకల్లో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి సమాధిపై పూలు చల్లి ఎమ్మెల్యే జీఎంఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజా సేవకు, విలువల రాజకీయాలకు జైపాల్ రెడ్డి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.

## దుర్గ శ్రీ శక్తి గ్రూప్ ఆధ్వర్యంలో మద్దెలమ్మ తల్లికి ఒడి బియ్యం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ లో మద్దెలమ్మ తల్లి ఆలయంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి దుర్గ శ్రీ శక్తి గ్రూప్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రతినెల అమ్మవార్లకు ఒడిబియ్యం పోసే కార్యక్రమంలో భాగంగా మద్దెలమ్మ తల్లికి మహిళలు అందరు కలిసి ఒడిబియ్యం సమర్పించినారు. పందిరి జ్యోతి మాట్లాడుతూ అమ్మవార్లకు ఒడిబియ్యం పోసే కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు మాకు ఆ తల్లికి ఒడిబియ్యం పోసే అదృష్టం వచ్చినందుకు చాలా సంతోష పడుతున్నాం అని తెలియజేసినారు అందరూ బాగుండాలి దాంట్లో మేము మా గ్రూప్ సభ్యుల ఫ్యామిలీలు అందరూ బాగా ఉండాలి అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన గోమాతలకు అంత్యక్రియలు

**జయభేరి, బేతంచెర్ల :**

బేతంచేర్ల పట్టణంలోనీ బైటి పేట,పుల్లమ్మా కలం,రైల్వే గేటు,కాలనీలలోఅనారోగ్యంతో మృతి చెందిన గోమాతలకు నగర పంచాయతీ సిబ్బంది సహకారంతో బేతంచేర్ల యువకులు మరణించిన గోమాతలను ట్రాక్టర్లో తీసుకెళ్లి స్థానిక మార్కెట్ యార్డ్ సమీపంలోహిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోయువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయుడికి ప్రత్యేక అభిషేకాలు

**జయభేరి, యాదగిరిగుట్ట, జులై 28 :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలోకొలువైన శ్రీఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. మంగళవారం ఆంజనేయుడిని సింధూరంతో అలంకరించి స్వామి వారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆంజనేయుడిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



**నిత్యపూజలు..**

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్య కల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం,వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీనారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా మంగళవారం రూ.13,76,952 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.93,886, బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,07,700, వీఐపీ దర్శనం ద్వారా రూ.1,20,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.2,68,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.47,716, ప్రసాద విక్రయం ద్వారా రూ.5,13,220, కల్యాణకట్ట ద్వారా రూ.20,000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆలయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# ప్రయాణికుల సేవలే లక్ష్యం.. ఆదాయ వృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

- **ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎన్. సుచరిత**

**జయభేరి, మేడిపల్లి :**



ప్రయాణికులకు నాణ్యమైన, సురక్షితమైన రవాణా సేవలు అందించడంతో పాటు సంస్థ అభివృద్ధికి అధిక ఆదాయం సమకూరేలా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఎన్. సుచరిత సూచించారు. విధి నిర్వహణనే కర్తవ్యంగా భావించి అంకితభావంతో సేవలు అందించాలని ఆమె ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మంగళవారం చెంగిచెర్ల ఆర్టీసీ డిపోను రీజినల్ మేనేజర్ ఎన్.సుచరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.

డిపోలోని ట్రాఫిక్, మెయింటెనెన్స్ విభాగాల పనితీరు, ఉద్యోగుల విధి నిర్వహణ, స్టోర్, టైర్, ఆయిల్ విభాగాల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. డిపోలో మరమ్మతులు జరుగుతున్న బస్సులను తనిఖీ చేసి, వాహనాల ఫిట్‌నెస్, సాంకేతిక ప్రమాణాలు, నిర్వహణ నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రయాణికులు గమ్యానికి చేరేందుకు సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బస్సుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు ఇంధన పొదుపు, విడిభాగాల సక్రమ వినియోగం ద్వారా సంస్థకు వ్యయభారం తగ్గించి ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ. సందర్భంగా అధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్ లు, ఇందనం ఆదా చేసిన డ్రైవర్లను శాలువాలతో సన్మానించి నగదు బహుమతులను అందజేశారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కను నాటి నీరు పోసిన రీజినల్ మేనేజర్ ఎన్. సుచరిత పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్. స్వాతి, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానిక్) సత్తయ్య, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీకళ్యాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మి, డిపో సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి పట్ల జైపాల్ రెడ్డికి ఉండాలి

- **భద్రత నేటి తరానికి ఆదర్శప్రాయం**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి**
- **జేపీఎన్ సీ కళాశాలలో ఘనంగా జైపాల్ రెడ్డి వర్ధంతి వేడుకలు**

**జయభేరి, దేవరకద్ర :**



ఉత్తమ పార్లమెంటేరియన్ మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ధర్మాపూర్ జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల (జేపీఎంసీఈ) ప్రాంగణంలో మంగళవారం ఉత్తమ పార్లమెంటేరియన్,మాజీ కేంద్రమంత్రి కీ.శే. ఎస్. జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జేపీఎంసీఈ చైర్మన్ కె.ఎస్. రవికుమార్ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి మిథున్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో కళాశాల చైర్మన్ కేవెస్ రవికుమార్ తో కలిసి మిథున్ రెడ్డి స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కే వై ఎస్ రవికుమార్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మిథున్ రెడ్డి ప్రసంగించారు.జైపాల్ రెడ్డి తెలంగాణకు మాత్రమే కాకుండా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప పార్లమెంటేరియన్ అని కొనియాడారు. విలువలతో కూడిన రాజకీయాలు, ప్రజాస్వామ్యంపై అచంచలమైన విశ్వాసం, సమాజం మరియు దేశ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. జైపాల్ రెడ్డి స్పష్టమైన ఆలోచనా విధానం, అద్భుతమైన వాగ్ధాటి, పార్లమెంటరీ సంప్రదాయాల పట్ల ఆయనకున్న గౌరవం, ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని మిథున్ రెడ్డి అన్నారు. ఆయన ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.అనంతరం విద్యారంగానికి విశేష సేవలందించిన విశ్రాంత అధ్యాపకులు శ్రీ రావూరి సూర్య నారాయణ, శ్రీ ఆలూరి గంగయ్యలకు "స్మారక స్ఫూర్తి పురస్కారాలను" అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని స్వర్గీయ జైపాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.

# ఎల్లంపేటలో బీజేపీ మున్సిపల్ కార్యవర్గ సమావేశం

- **పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : బుద్ధి శ్రీనివాస్**

**జయభేరి, మేడ్చల్ :**



పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ కార్యవర్గ సమావేశం ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి బూత్‌ను బలోపేతం చేయడంతో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. అలాగే ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియలో అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై సమావేశంలో చర్చించిన నాయకులు వాటి పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమర మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జగన్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ఎల్లంపేట మున్సిపాలిటీ ఇన్‌చార్జి హంస కృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రజిత దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు అర్చన శ్రీనివాస్, మహేశ్వరి, రాజేష్, ప్రధాన కార్యదర్శులు మహేష్, ప్రకాష్, నాయకులు సురేందర్ సింగ్, మాజీ సర్పంచ్ పోచయ్య, మాజీ ఎంపీటీసీ రవి నాయక్, పుష్ప మల్లారెడ్డి, రవి ముదిరాజ్, రవిబాబు, ఉష, గారి బాబు, రాజశేఖర్ రెడ్డి, భూపాల్, శాంతి, జీవన్, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు దేవరకద్రలో గురు పౌర్ణమి వేడుకలు

- **శిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం షిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే అలంకరణ పూజతో పాటు మధ్యం 12 గంటల నుండి 12:30 గంటల వరకు హారతి, తదుపరి తీర్థ ప్రసాద కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 1గంటకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కావున ఈ పూజా కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని దేవరకద్ర షిరిడి సాయి సేవా సమితి సభ్యులు కోరారు.

## పారదర్శకంగా విచారణ జంపుతాం

- **ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



**జయభేరి, దేవరకద్ర :**

ఎథిక్స్ కమిటీ దృష్టికి వచ్చిన సమస్యలను పారదర్శకంగా విచారణ జరుపుతామని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. అసెంబ్లీలో మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ అసెంబ్లీ ఏథిక్స్ కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడారు. త్వరలో మరోసారి ఎథిక్స్ కమిటీ సమావేశం ఉంటుందన్నారు.

## కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన మహిళలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో పర్వత రావు చెరువు సమీపంలో కొత్తగా దేవరకొండ ప్రజల కొరకు వెలసిన స్వయంభు కాలభైరవ స్వామి విగ్రహం. ఈ విగ్రహం వద్దకు దుర్గా శ్రీ శక్తి గ్రూప్ పందిరి జ్యోతి ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి ,కర్నాటి శాంతకుమారి, కుంచకూరి సంధ్య,చిలువేరు ముత్తమ్మ, ఉప్పల శ్రీలత, రాయిని వరలక్ష్మి, నేలంటి జ్యోతి, నేలంటి కవిత, నీలిమ, దొడ్డి శారద, తడకమళ్ళ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ప్రజలకు న్యాయం అందించే కేంద్రం

- జిల్లా ఎస్పీ డి.జానకి
- దేవరకద్ర పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ




**జయభేరి, దేవరకద్ర :**

వార్షిక తనిఖీలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి ఐపీఎస్ మంగళవారం క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని అన్ని విభాగాలను పరిశీలించి, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ప్రజలకు న్యాయం అందించే తొలి కేంద్రంగా ఉండాలని, ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజలకు సత్వర సేవలు అందించడం ద్వారా పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెంపొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల స్వభావం, పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసులు, వారెంట్‌ల అమలు, బీట్ వ్యవస్థ, నేరస్థుల కదలికలపై తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ముందస్తు చర్యల ద్వారా నేరాలను నివారించే విధంగా పని చేయాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ శాఖ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను వేగవంతం చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను పూర్తిగా విని చట్టపరమైన సలహాలు అందిస్తూ సత్వర చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు, అత్యవసర పరిస్థితుల్లో వచ్చే బాధితులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో స్నేహపూర్వక వైఖరి అవలంబించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. అలాగే స్టేషన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణతో పాటు పోలీస్ స్టేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి శాఖాపరమైన అవసరాలు, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సిబ్బందితో సమన్వయం పెంచుకుంటూ సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, దేవరకద్ర సబ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఐడిఎస్ఎస్ పోటీలకు ఎంపికైన సంస్కృతి గ్లోబల్ స్కూల్ ఎన్‌సీసీ విద్యార్థిని

**జయభేరి, పరవాడ:**

సంస్కృతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని 2 ఆంధ్ర గర్ల్స్ యూనిట్ ఎన్‌సీసీ క్యాడెట్ బొడ్డేడా శారదా శ్రీతి ఐడిస్స్ పోటీల ట్రయల్స్‌కు ఎంపికైంది. ఈ సందర్భంగా నిర్వహించే శిక్షణ శిబిరం తాడేపల్లిగూడెం సమీపంలోని ఆలంపురంలోని టి.బి.ఆర్. సైనిక్ స్కూల్‌లో 2026 జూలై 29 నుంచి ఆగస్టు 7 వరకు జరగనుంది. గ్రూప్ స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచి ఈ అవకాశాన్ని దక్కించుకున్న శారదా శ్రీతిని రెండవ ఆంధ్ర గర్ల్స్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రవి వ్యాస్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, ఎన్‌సీసీ కేర్‌టేకర్ ఎన్. అన్నపూర్ణ, యూనిట్ అధికారులు అభినందించారు.ఈ విజయానికి కృషి చేసిన శ్రీతి తల్లిదండ్రులను పాఠశాల సీఈఓ కె. నిశాంత్ ప్రత్యేకంగా అభినందించారు.



## రాబోయే పరిషత్ ఎన్నికల్లో ఎంపీటీసీ బరిలో టీడీపీ యువ నాయకుడు మహేష్

**జయభేరి, పరవాడ :**

రాబోయే మండల పరిషత్ ఎన్నికల్లో పరవాడ గ్రామంలో ఉన్నటువంటి రెండు ఎంపీటీసీలలో రెండవ సెగ్మెంట్కు నుండి పరవాడ తెలుగు యువత అధ్యక్షుడు గండి మహేష్ పోటీ చేయనున్నట్లు పత్రిక ప్రకటన ద్వారా వెల్లడించారు. గ్రామ ప్రజల ఆశీస్సులు పార్టీ అధిష్ఠానం మరియు స్థానిక నాయకుల మద్దతుతో పోటీకి దిగుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ యువనేత గండి మహేష్ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుండి చురుకుగా గ్రామంలో యువతరాన్ని మమేకం చేసుకుంటూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రజల సమస్యల పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు పరవాడ ఎంపీటీసీ రెండవ సిగ్మెంట్కులో అక్కా చెల్లెమ్మలు చల్లని దీవెనలతో టీడీపీ నుంచి పోటీకి దిగుతున్నట్టు తెలిపారు.ఈ విషయంలో కూటమి నాయకులు నుంచి తనకి సపోర్ట్ ఉన్నట్టు తెలియజేసారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో గ్రామ యువతరం ముందుకు రావాలని రానున్న ఎంపీటీసీ ఎలక్షన్ లో టీడీపీ తెలుగు యువత సత్తా చాటాలని కోరారు. కులమత బేధాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తల ఆశీస్సులతో పరవాడ అభివృద్ధికి సేవ చేసే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## వరి తగ్గించి ఆరుతడి పంటలు వేయాలి : డిఆర్ డిఓ



**జయభేరి, తుర్కపల్లి, జూలై 28 :**

ఎల్ నీనో సమస్య వలన రైతులు సగం వరి పంట సగం ఆరుతడి పంటలను వేసుకోవాలని డి ఆర్ డి ఓ నాగిరెడ్డి అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయము నీటి సరఫరా విద్యుత్, ఉపాధి హామీ, విబిజీ రాంజీ, శాఖలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఆయా శాఖల ద్వారా అమలు చేయబడుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యుత్ సమస్యలు త్రాగునీరు పండ్ల తోటలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ ద్వారా జలసిరి కార్యక్రమం కింద ప్రతి ఇంటికి ఇంకుడు గుంత,ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంటలను ఉపయోగించుకొని, నీటి ఎద్దడిని తట్టుకునే ప్రణాళికలను చేసుకోవాలని అన్నారు. ఎండిపోయిన బోరుబావులను పునరుద్ధరించుటకు ఆర్డబ్ల్యూఎస్ సమన్వయంతో పనులు చేయాలన్నారు. ఏఈపీఆర్ ద్వారా సంఘ బంధాల సమన్వయంతో బిల్డింగు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో వర్షపాతం తక్కువ ఉన్నందున చెట్ల పెంపకం కూలీలతో పనులు వేగవంతంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పి.జానయ్య, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, అన్ని గ్రామాల సర్పంచులు, ఏఈఓ శ్రీ ఉమా, ఏపీఓ ఎర్ర నారాయణ, ఈసీ యశోద, ఏఈపిఆర్ చక్రధర్, టి ఏ లు చందు, జ్యోతి, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ అనంతరెడ్డి, ఏఈ హౌసింగ్ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అన్ని గ్రామాల సంఘ బంధాల వివో ఏలు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్, పెండింగ్ స్కాలర్షిప్పులను తక్షణమే విడుదల చేయాలి

- జీవో నెంబర్ 9 ను వెంటనే రద్దు చేయాలి
- రెవెన్యూ రికవరీ యాక్ట్ ను ఎత్తివేయాలి లేకపోతే యుద్ధమే
- సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో మీనాక్షి సెంటర్ నుండి కోర్టు మీదుగా బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్దకు భారీ ర్యాలీగా నినాదాలతో చేరుకొని మానవహారం నిర్వహించి రోడ్డు రవాణాను స్తంభింప చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల పట్ల కక్షపూరితమైనటువంటి ఆలోచన లేకుండా మొండి వైఖరిని వీడి పెండింగ్లో ఉన్నటువంటి 10,500 కోట్ల స్కాలర్షిప్ లను రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని, చదువు పూర్తయినప్పటికీ ఇంజనీరింగ్, వివిధ కళాశాల యజమాన్యాలు విద్యార్థులు ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి పెండింగ్ బకాయిలు విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల సర్టిఫికెట్లు కూడా తీసుకోకుండా పై చదువులకు వెళ్లకుండా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రభుత్వం దశల వారీగా ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని,గత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించింది. ఈ ప్రభుత్వం బహుజన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసి విద్యార్థుల భవిష్యత్తును అణిచివేసే కుట్ర చేస్తుందని ఇదే విధంగా కొనసాగితే ప్రభుత్వాన్ని గద్దె దించుదామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, డాక్టర్ సొల్లేటి భాస్కరాచారి, పున్న బిక్షమయ్య, కుంభం బాలచందర్ గౌడ్, పల్స శ్రీనివాస్ గౌడ్, మొర వెంకటయ్య యాదవ్, మాదారం గణేష్ ,మాదారం గౌతం, లావణ్య, రోజా, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలే లక్ష్యం

- మేడ్చల్ టౌన్ విద్యుత్ శాఖ



**జయభేరి, మేడ్చల్:**

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా మేడ్చల్ టౌన్ సెక్షన్ విద్యుత్ శాఖలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

సమావేశానికి మేడ్చల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రభు, డివిజనల్ ఇంజనీర్ జాన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజమల్లేశం హాజరయ్యారు. మేడ్చల్ టౌన్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రాంబాబు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు సమగ్రంగా సమీక్షించారు. అత్యవసర సేవలకు సంబంధించిన ఫిర్యాదులను అత్యల్ప సమయంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఉద్యోగుల పనితీరు మరింత మెరుగుపడేలా అవసరమైన సూచనలు చేశారు.

రాబోయే రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులు, నిర్వహణ చర్యలు, సేవల నాణ్యత పెంపు అంశాలపై విస్తృతంగా చర్చించిన అధికారులు పలు దిశానిర్దేశాలు జారీ చేశారు. వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ సూచించారు.

# డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలపై బీజేపీ ఆందోళన

- తక్షణ చర్యలు తీసుకోవాలని జల్లి శైలజ హరినాథ్ డిమాండ్



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ పట్టణంలోని డ్రైనేజీ సమస్యలు, బస్ డిపో ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పలు కాలనీలు, కిష్టాపూర్ రోడ్డు, మేడ్చల్ బస్ డిపో ప్రాంగణాన్ని సందర్శించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల్లో డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీటి కారణంగా దోమలు పెరిగి దుర్వాసన వెదజల్లడంతో పాటు అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థను వెంటనే మెరుగుపరచి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. అలాగే మేడ్చల్ బస్ డిపో ప్రాంగణంలో పెద్దఎత్తున చెత్త, మురికి పేరుకుపోవడంతో ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.

ఈ సమస్యపై పలుమార్లు డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి సహకారం అందడం లేదని ఆమె అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చెత్తను తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ కోశాధికారి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, ఉపాధ్యక్షుడు మైసరి రాజు వంజరి, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, నాయకులు బొజ్జ వంశీ రెడ్డి, ఎస్.ఎస్.గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ భక్తులకు ప్రసాదం పంపిణీ




**జయభేరి, పరవాడ:**

జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా సింహాచల గిరి ప్రదక్షణకు విచ్చేసిన భక్త జనులకు జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత చేతులు మీదుగా సుమారు 5000 మంది భక్తులకు పులిహోర వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ మహోత్తరమైన సింహాచల గిరి ప్రదక్షణకు విచ్చేసిన భక్త జనులకు ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడ జాగృతి ఎన్.జీ.ఓ ద్వారా పులిహోర పంపిణీ చెయ్యడం చాలా ఆనందదాయకంగా ఉందనిభవిష్యత్ లో జాగృతి ఎన్.జీ.ఓ ద్వారా వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత సంస్థ సి.ఈ.ఓ.కె.లక్ష్మీ నీరజ మౌక్తిక , సిబ్బంది, భక్త జనులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ సీఐ అంజిరెడ్డిని సన్మానించిన కందాడి నరేందర్ రెడ్డి



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డిని కండ్లకోయ మాజీ సర్పంచ్ కందాడి నరేందర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందాడి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంజిరెడ్డి సమర్థవంతమైన, నిష్పక్షపాత పోలీసు అధికారిగా ప్రజల విశ్వాసాన్ని చూరగొంటారని ఆశిస్తున్నాం అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే అధికారిగా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నామని, చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేస్తూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా ఆయన సేవలు కొనసాగాలన్నారు. పోలీసుప్రజల మధ్య మరింత సత్సంబంధాలు ఏర్పడి, మేడ్చల్ ప్రాంతం ప్రశాంతంగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ఆయన నాయకత్వం దోహదపడుతుందని, ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ ముదిరాజ్, శివ, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ బహుకరణ



**జయభేరి, తుర్కపల్లి, జూలై 28 :**

తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మూడవ వార్డు సభ్యులు రాగుల మహేశ్వరి మల్లేష్, జంగా విజయ్ లు స్మార్ట్ టీవీ ని బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ టీవీ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యాభివృద్ధికి అందించిన ఈ సహాయం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు సేవా భావం అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# మంత్రి పదవికి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలి

జయభేరి, తిరుపతి, జూలై 28 :

డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల నిర్వహణలో భారీగా అక్రమాలు, కుంభకోణం జరిగాయంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నిప్పులు చెరిగారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెకండ్ గేట్ వద్ద వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో రోజా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తూ దీనిని 'దగా డీఎస్సీ'గా మార్చేసిందని ఆమె ఆరోపించారు.జీవో 420 జారీ చేసి అర్హత లేని దాదాపు 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని, పరీక్షల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని రోజా విమర్శించారు. డీఎస్సీ స్కామ్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు బాధ్యత వహిస్తూ నారా లోకేశ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లోకేశ్ దిగిపోయే వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు.రూ. 7 వేల కోట్ల బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోందని రోజా ధ్వజమెత్తారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే బొండా ఉమ మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం కేవలం తమ అనుకూల ప్రచార పత్రికలను కాపాడుకోవడంలో మునిగి తేలుతోందే తప్ప... మహిళల రక్షణను, నిరుద్యోగుల భవిష్యత్తును పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**వైసీపీ ఆందోళనలు**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పరీక్షల నిర్వహణలో భారీ స్థాయిలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. ఇందులో భాగంగా తిరుపతిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో మాజీ మంత్రి ఆర్.కే. రోజా పాల్గొని విద్యాశాఖకు నేతృత్వం వహిస్తున్న మంత్రి నారా లోకేష్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల నుండి ఫలితాలు, మెరిట్ జాబితాల ప్రకటన వరకు ప్రతి దశలోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని, వీటన్నింటికీ నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు డిమాండ్ చేశాయి.తిరుపతి ర్యాలీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి రోజా మాట్లాడారు. లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం ఆడుకుంటోందని విమర్శించారు. పారదర్శకంగా జరగాల్సిన డీఎస్సీ ప్రక్రియలో కట్ ఆఫ్ మార్కులు, మెరిట్ జాబితాల విడుదలపై తీవ్ర గందరగోళం సృష్టించారని, అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేవలం ప్రకటనలకే పరిమితమైన మెగా డీఎస్సీ వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని, దీనిపై సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సీబీఐ విచారణ జరిపిస్తేనే అసలు నిజాలు బయటకు వస్తాయని రోజా స్పష్టం చేశారు.ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా కింద నిబంధనలకు విరుద్ధంగా టెట్, డీఎస్సీ అర్హత కూడా లేని వందలాది మందికి దొడ్డిదారిన ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించిన ఆయన, స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన 421 మంది వ్యాయామ ఉపాధ్యాయుల సర్టిఫికెట్లు, మెరిట్ లిస్ట్‌ను బహిరంగంగా విడుదల చేసే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. ఏపీలో 3.5 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్న లోకేష్ ఎందుకు రాజీనామా చేయడం లేదని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు ఇతర ముఖ్య నేతలు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన నాడునేడు, ఇంగ్లిష్ మీడియం వంటి సంస్కరణలను రద్దు చేసి విద్యా వ్యవస్థను నాశనం చేశారని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోయినా, నారా లోకేష్ రాజీనామా చేయకపోయినా తమ పోరాటాన్ని వీధుల్లోకి తీసుకెళ్తామని వైఎస్సార్‌సీపీ హెచ్చరించింది. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు, ఈ నియామకాల అక్రమాలపై నిష్పాక్షికమైన సీబీఐ విచారణకు ఆదేశించే వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, కలెక్టరేట్ల ముట్టడులు కొనసాగిస్తామని వైఎస్సార్‌సీపీ శ్రేణులు స్పష్టం చేశాయి.

# ముఖ్యమంత్రుల ఆస్తులు.. కేసులు

- **ఏపీ, తెలంగాణ సీఎంలది ప్రత్యేక స్థానం!**
- **దేశంలో అత్యంత సంపన్న ముఖ్యమంత్రులుగా దక్షిణాది నేతలు**
- **ఆస్తుల్లో కర్ణాటక సీఎం డీకే శివకుమార్ మొదటి స్థానం**
- **ఏపీ సీఎం చంద్రబాబుకు రెండో స్థానం.**
- **క్రిమినల్ కేసుల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి అగ్రస్థానం.**

**రేవంత్ రెడ్డిపై దేశంలోనే అత్యధికంగా 80 కేసులు నమోదు.**



జయభేరి, హైదరాబాద్ :

దేశంలోని ముఖ్యమంత్రుల ఆస్తులు, వారిపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలతో అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ఏడీఆర్ ఓ నివేదికను విడుదల చేసింది. దేశంలోని 28 రాష్ట్రాలు,3 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 31 మంది సీఎంల ఎన్నికల అఫిడవిట్లను విశ్లేషించి ఈ రిపోర్ట్ రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం, దేశంలో అత్యంత సంపన్న ముఖ్యమంత్రులుగా దక్షిణాది నేతలే తొలి మూడు స్థానాల్లో నిలిచారు. రూ.1413 కోట్ల ఆస్తులతో కర్ణాటక సీఎం డీకే శివకుమార్ మొదటి స్థానంలో ఉండగా, రూ.931 కోట్ల ఆస్తులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండో స్థానంలో నిలిచారు.తమిళనాడు సీఎం విజయ్ రూ.648 కోట్లతో మూడో స్థానం దక్కించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.30 కోట్లకు పైగా ఆస్తులతో ఈ జాబితాలో 8వ స్థానంలో ఉన్నారు. క్రిమినల్ కేసుల విషయానికొస్తే,దేశంలోని ముఖ్యమంత్రులందరిలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అగ్రస్థానంలో నిలిచారు. ఆయనపై ఏకంగా 80 కేసులు ఉన్నట్టు ఏడీఆర్ పేర్కొంది. రేవంత్ తర్వాత పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారిపై 29 కేసులు, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌పై 19 కేసులు ఉన్నాయి.19 కేసులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నారు. దేశంలోని 31 మంది సీఎంలలో 14 మందిపై క్రిమినల్ కేసులు ఉండటం గమనార్హం. ఈ జాబితాలో అత్యల్ప ఆస్తులు కలిగిన సీఎంగా జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా రూ.55 లక్షలు నిలిచారు. మొత్తం 31 మంది సీఎంల మొత్తం ఆస్తుల విలువ రూ.8,660 కోట్లుగా ఏడీఆర్ తన నివేదికలో వెల్లడించింది.

# ఇక మార్కెట్లో కొత్త నోట్లు చిరగవు, తడవవు






- **కేంద్రం గ్రీన్ సిగ్నల్**

జయభేరి, హైదరాబాద్ :

పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది. ప్లాస్టిక్‌ను పోలి ఉండే పాలిమర్ కరెన్సీ నోట్లు త్వరలో భారతదేశంలో చలామణిలోకి రావచ్చు..క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం రూ.10, రూ.20 డినామినేషన్లలో 10 కోట్ల పాలిమర్ కరెన్సీ నోట్లను జారీ చేయాలన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భారతదేశంలో పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి ప్రధాన అడుగుగా పరిగణించవచ్చు.. లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్‌బిఐ ప్రారంభంలో ఈ నోట్లను పరిమిత స్థాయిలో జారీ చేస్తుందని తెలిపారు. భారతదేశంలోని విభిన్న వాతావరణ, వినియోగ పరిస్థితులలో వాటి మన్నికను, వినియోగాన్ని పరీక్షించడమే ఈ ప్రయోగం ఉద్దేశ్యం. ఈ ప్రయోగం విజయవంతమైతేనే, వాటిని భారీస్థాయిలో జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

**పాలిమర్ నోట్లు ఎందుకు ప్రత్యేకమైనవి:**

సాధారణ కాగితపు నోట్ల కంటే పాలిమర్ నోట్లు బలంగా,ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని ఆర్‌బిఐ భావిస్తోంది. అవి అంత సులభంగా చిరగవు, అలాగే నీరు, మురికి పట్టవు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పాలిమర్ నోట్లు ఇప్పటికే వాడుకలో ఉన్నాయి. సాంప్రదాయ నోట్ల కంటే వీటి మన్నిక ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది ఆర్బీఐ. అందువల్ల నగదు ఇప్పటికీ విస్తృతంగా వాడుకలో ఉన్న భారతదేశం వంటి దేశాలలో ఈ నోట్లు మరింత ప్రభావవంతంగా నిరూపించుకోగలవు.

**కాగితపు నోట్లను నిలిపివేస్తారా?**

ప్రభుత్వం ఈ విషయంపై ఉన్న ఆందోళనలను తోసిపుచ్చింది. ప్రస్తుతానికి కాగితపు కరెన్సీని నిలిపివేసే ప్రతిపాదన ఏదీ లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి స్పష్టంగా తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాగితపు కరెన్సీతో పాటు పాలిమర్ నోట్లు కూడా చలామణిలో కొనసాగుతాయి. దీని అర్థం ప్రజలు తమ వద్ద ఉన్న కాగితపు కరెన్సీని మార్చుకోవాల్సిన అవసరం ఉండదు.

**డిజిటల్ చెల్లింపులపై తక్షణ ప్రభావం ఉండదు:**

పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది. క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే, రాబోయే సంవత్సరాల్లో భారతీయులు తమ పర్సులలో సాంప్రదాయ కాగితపు నోట్లతో పాటు కొత్త పాలిమర్ నోట్లను కూడా చూడవచ్చు. దీనివల్ల నోట్ల మన్నిక పెరిగి, తరచుగా మార్చుకోవాల్సిన అవసరం తగ్గుతుంది.

# ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన

జయభేరి, తుర్కపల్లి, జూలై 28 :



తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా లు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాభావం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మెట్ట పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులు స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వర్షాధార పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించవచ్చని అన్నారు.

మండలంలో సాధారణ వర్షపాతం కంటే చాలా తక్కువ వర్షపాతం ఉన్నందున రైతులు వరి సాగు తగ్గిస్తే వచ్చే వేసవి కాలానికి నీటి ఎద్దడిని ఎదుర్కోగలమని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులు సల్పర్ కాలికంగా ఉండే కందులు మినుములు కూరగాయలు వేయాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో విత్తనాలు పొందడంతో పాటు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పనిగట్ల సుదర్శన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేశం, కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, కవితా శ్రీనివాస్, సుధాకర్, సంతోష్ రెడ్డి, భూక్య రాజారాం నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ జాగిల్లపురం సత్తయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు పృథ్వి, ఉమారాణి, జెస్సీ, కావ్య, ఉద్యాన విస్తరణ అధికారి యాదగిరి, పిఎసిఎస్ సీఈఓ నారా రమేష్, రైతులు పాల్గొన్నారు.



# నచ్చకపోతే పట్టించుకోవద్దు

- **ఫ్యాన్స్‌కు అల్లు అర్జున్ ఇచ్చిన సలహా వెనుక అసలు కారణం ఇదే !**

జయభేరి, హైదరాబాద్, జూలై 28

నీకు ఎవరైనా నచ్చకపోతే వదిలేయండి, అంతేకానీ వాళ్లను హేట్ చేయడం లేదా ట్రోల్ చేయడం సరికాదు. మనకు నచ్చని వారి కోసం మన డబ్బును, ఎనర్జీని ఎందుకు ఖర్చు పెట్టాలి?" అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ మీట్‌లో సందేశం ఇచ్చారు. గత కొంతకాలంగా అల్లు అర్జున్ చుట్టూ తిరుగుతున్న రాజకీయ వివాదాలు, ఆయనను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం కారణంగా ఈ వ్యాఖ్యలు కేవలం సామాన్య నెటిజన్లకు మాత్రమే కాకుండా, తెరవెనుక నడుస్తున్న డిజిటల్ రాజకీయంపై వేసిన నేరుగా చేసిన కామెంట్స్ గానే చూడవచ్చు. రాజకీయ పార్టీలు, హీరోలు, వాటి అనుబంధ డిజిటల్ పిఆర్ ఏజెన్సీలు కోట్ల రూపాయలు ఖర్చు చేసి నడిపిస్తున్న ఒక పెద్ద వ్యూహాత్మక నెట్‌వర్క్ అన్న విమర్శలు ఉన్నాయి. గత ఎన్నికల సమయం నుండి ఆంధ్రప్రదేశ్‌లో వ్యతిరేకులను మానసికంగా దెబ్బతీయడానికి ట్రోల్ సైన్యాలను రంగంలోకి దించారు. మనకు నచ్చని వారి కోసం డబ్బు, ఎనర్జీ ఎందుకు ఖర్చు పెట్టడం అని బన్నీ అనడం వెనుక.. రాజకీయ ప్రయోజనాల కోసం తనను టార్గెట్ చేస్తూ పెయిడ్ క్యాంపెయిన్లు నడుపుతున్న ఏజెన్సీలను, వాటికి నిధులు సమకూరుస్తున్న రాజకీయ శక్తులను ఎండగట్టే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని అనుకోవచ్చు. అల్లు అర్జున్ తన వ్యక్తిగత నిర్ణయాల్లో సాంప్రదాయ మెగా చట్రాన్ని దాటి సొంత గుర్తింపును చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన వ్యక్తిగత స్నేహాలకు విలువ ఇస్తారు. గతంలో వైసీపీ నేత నంద్యాల నుంచి పోటీ చేస్తుంటే ఆయన తన మిత్రుడు కాబట్టి ఆయన ఇంటికి వెళ్లారు. అది వివాదాస్పదం అయిది. ఎన్నికల సమయంలో నంద్యాలలో తన స్నేహితుడికి మద్దతుగా వెళ్లిన ఉదంతం నుండి, తదనంతర పరిణామాల వరకు.. ఆయనను పొలిటికల్ రీజన్స్‌తో దెబ్బతీయడానికి సోషల్మీడియాలో ప్రయత్నాలు జరిగాయి. సినిమా రంగాన్ని, రాజకీయ ప్రయోజనాలను ముడిపెట్టి, డిజిటల్ వేదికలపై అల్లు అర్జున్ వ్యక్తిత్వ హననం చేయడానికి ప్రయత్నించిన రాజకీయ వర్గాలకు తన సైలెంట్ కౌంటర్ ద్వారా అల్లు అర్జున్ గట్టి సందేశాన్ని పంపారని అంటున్నారు. సాధారణంగా ఫ్యాన్ వార్స్ లేదా పొలిటికల్ క్యాంపెయిన్లలో నష్టపోయేది నిరుద్యోగులైన యువత, అభిమానులే. పొలిటికల్ పార్టీలు తమ ప్రయోజనాల కోసం యువతలోని ఆవేశాన్ని వాడుకుంటూ, వారి సమయాన్ని, శక్తిని ద్వేషాన్ని పెంచడానికి ఉపయోగిస్తున్నాయి. మనకున్న 100 శాతం ఛార్జింగ్‌ను మన ఎదుగుదల కోసం వాడుకుందాం అని తన అభిమానులకు అర్జున్ చెప్పిన మాటలు.. ప్రచారాల వలలో చిక్కుకుని విలువైన సమయాన్ని పాడుచేసుకుంటున్న యువతకు ఒక హెచ్చరిక లాంటివి. మొత్తంగా చూస్తే, అల్లు అర్జున్ చేసిన ఈ వ్యాఖ్యలు కేవలం ఫ్యాన్స్ మీట్ లో చెప్పిన పంచ్ డైలాగ్ మాత్రమే కాదు; అది నేటి సోషల్ మీడియా పొలిటికల్ కల్చర్ పై చేసిన తీవ్రమైన వ్యాఖ్య. డిజిటల్ మీడియాను వేదికగా చేసుకుని వ్యక్తిత్వ హననానికి పాల్పడే పొలిటికల్ ప్లాట్‌ఫామ్‌లకు, పిఆర్ నెట్‌వర్క్‌లకు ప్రజాదరణ పొందిన ఒక స్టార్ ఇచ్చిన బలమైన పరోక్ష సమాధానం ఇది. అనుకోవచ్చు.

# ఆర్‌ఆర్ ఫౌండేషన్ 'హెల్పింగ్ హ్యాండ్స్' సేవలు అభినందనీయం

- **డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

జయభేరి, మేడ్చల్ :



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ పట్టణం 297వ డివిజన్‌లో ఆర్‌ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఎస్ఐఆర్ ఫామ్ హెల్పింగ్ హ్యాండ్స్' సేవా కార్యక్రమాన్ని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆర్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా రాఘవేందర్ గౌడ్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సేవలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ ముందుంటారని, 'హెల్పింగ్ హ్యాండ్స్' కార్యక్రమం ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న రాఘవేందర్ గౌడ్ బృందాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికను కాపాడిన ఆర్టీసీ



ఒక ఆర్టీసీ బస్సు (మిధాని డిపో) కండక్టర్ (శేఖర్), డ్రైవర్ (జె.ఎస్.కుమార్) చొరవ ఒక విద్యార్థిని కాపాడింది. పటాన్ చెరువులోని తెలంగాణ మైనారిటీ గురుకులం విద్యార్థిని అనూహ్యంగా పటాన్ చెరువు వద్ద ఆర్టీసీ బస్సు (నెం.218) ఎక్కింది. చేతిలో పది రూపాయల నోటు తప్ప ఆ బాలిక వద్ద ఏమి లేవు, కాళ్లకు చెప్పులు కూడా లేవు. కండక్టర్ టికెట్ అడిగినప్పుడు దీనంగా అదోరీతిలో చూసింది. కండక్టర్కు అనుమానం వచ్చింది, విషయన్ని డ్రైవర్ కు చెప్పాడు, ఇద్దరూ ఆ అమ్మాయిని కనిపెడుతూనే ఉన్నారు. పక్కన ఉన్న ప్యాసింజర్ వద్ద ఫోన్ తీసుకొని ఆ అమ్మాయి ఎవరికో మాట్లాడింది. ఆ నెంబర్ ఆధారంగా ఆఅమ్మాయి మైనారిటీ గురుకులం విద్యార్థిగా నిర్ధారణ అయింది. దాంతో తోటి ప్రయాణికులకు చెప్పడంతో ఆఅమ్మాయి వెనుక నుంచి కదులుతున్న బస్సులోంచి దిగేందుకు ప్రయత్నించింది. ప్రయాణికులు అందరూ ఆమెను పట్టుకొని, సముదాయించి చివరకు సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.



# మహిళల ఆరోగ్యానికి ఇవి శ్రీరామ రక్ష..
## రోజూ తీసుకుంటే ఊహించని అద్భుతాలు..

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు రెట్టింపు బాధ్యతలను మోస్తున్నారు. అటు ఆఫీసు పని, ఇటు ఇంటి బాధ్యతలను చక్కబెట్టే క్రమంలో తమ సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారింది. ఫలితంగా చిన్న వయసులోనే తీవ్రమైన అలసట, హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలు చుట్టుముడుతున్నాయి. అయితే వీటన్నింటికీ మన పురాతన ఆయుర్వేదంలో అద్భుతమైన పరిష్కారాలు ఉన్నాయని ప్రముఖ హెల్త్ కోచ్ డింపుల్ జాంగ్డా సూచిస్తున్నారు. ప్రతి మహిళ తన ఆహారంలో భాగం చేసుకోవాల్సిన మూడు ముఖ్యమైన మూలికల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అశ్వగంధ
అశ్వగంధను కేవలం పురుషులకే పరిమితమైన మూలికగా చాలామంది భావిస్తారు. కానీ ఇది మహిళలకు ఒక సంజీవని లాంటిది. దీనిని అడాప్టోజెన్ అని పిలుస్తారు. ఇది శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను తగ్గించి, నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తుంది. థైరాయిడ్ గ్రంధి పనితీరును మెరుగుపరచడంలో, శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మార్కెట్లో లభించే అశ్వగంధ పొడిని గోరువెచ్చని పాలలో కలుపుకుని లేదా హర్బల్ టీ రూపంలో తీసుకోవచ్చు.

### శతావరి (ఆస్పరాగస్): స్త్రీలకు అసలైన నేస్తం
ఆయుర్వేదంలో శతావరికి ఉన్న ప్రత్యేకతే వేరు. వంద రోగాలను నయం చేసే శక్తి దీని సొంతం. పీసీఓఎస్, సంతానలేమి, క్రమరహిత రుతుస్రావం వంటి సమస్యలతో బాధపడే మహిళలకు శతావరి అద్భుతంగా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఈస్ట్రోజెన్ స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. మీరు గర్భం దాల్చాలని ప్లాన్ చేస్తున్నా లేదా మెనోపాజ్‌లో ఉన్నా, శతావరి హార్మోన్లను అదుపులో ఉంచుతుంది. బాలింతలలో పాల ఉత్పత్తిని పెంచడానికి కూడా ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని పాలు లేదా తేనెతో కలిపి రోజుకు ఒకసారి తీసుకోవడం శ్రేయస్కరం.

### తులసి: మానసిక ఉల్లాసానికి మారుపేరు
ప్రతి ఇంట్లో ఉండే తులసి కేవలం పూజకే కాదు, ఔషధ గుణాల గని కూడా. తులసి శరీరంలో సెరోటోనిన్ విడుదలకు దోహదపడుతుంది. ఇది ఆందోళన, నిరాశను దూరం చేసి మనసును ఉల్లాసంగా ఉంచుతుంది.ఇది శరీరంలోని జీర్ణ అగ్నిని ప్రేరేపించి, జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల బరువు తగ్గాలనుకునే వారికి, నీరసంగా ఉండేవారికి మంచి ఫలితం ఉంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో 34 ఆకులను నమలడం లేదా తులసి టీ తాగడం వల్ల ఊపిరితిత్తులు, జీర్ణాశయం ఆరోగ్యంగా ఉంటాయి.

**ముఖ్య గమనిక: నిపుణుల సూచన**
ఆయుర్వేద మూలికలు సహజమైనవే అయినప్పటికీ, ప్రతి ఒక్కరి శరీర తత్వం వేరుగా ఉంటుంది. కాబట్టి వీటిని మీ దినచర్యలో భాగం చేసుకునే ముందు ఒకసారి ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. ముఖ్యంగా గర్భిణీలు, ఇతర మందులు వాడుతున్న వారు సరైన మోతాదు కోసం నిపుణుల సలహా తీసుకోవాలి.
ఆరోగ్యం అనేది బాధ్యత మాత్రమే కాదు, అది ఒక పెట్టుబడి. మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టినప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మూడు మూలికలను సరైన పద్ధతిలో వాడి సహజసిద్ధమైన ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోండి.



# మీ పొట్ట కొవ్వు కరగాలంటే ఏది బెస్ట్ ఎక్సర్‌సైజ్?

ఆరోగ్యంగా ఉండాలన్నా, బరువు తగ్గాలన్నా వ్యాయామం తప్పనిసరి. అందులోనూ వాకింగ్, రన్నింగ్ అత్యంత ప్రజాదరణ పొందిన మార్గాలు. అయితే, వీటిలో ఏది త్వరగా ఫలితాన్ని ఇస్తుంది? ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయిన మొండి కొవ్వును కరిగించడానికి ఏ వ్యాయామం ఎలా సహాయపడుతుంది.? వయస్సు, ఫిట్‌నెస్ స్థాయి, ఆరోగ్య స్థితిని బట్టి ఏది ఎంచుకోవాలో ఈ చిట్కాలు స్పష్టం చేస్తాయి. బరువు తగ్గడానికి సిద్ధమవుతున్న వారికి ఇది ఒక సరైన గైడ్.మీ శరీరానికి ఏది సరిపోతుంది? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### కేలరీల ఖర్చు:
సాధారణంగా ఒక గంట పాటు వేగంగా నడవడం వల్ల సుమారు 200 నుండి 300 కేలరీలు ఖర్చవుతాయి. అదే ఒక గంట పాటు రన్నింగ్ చేస్తే 500 నుండి 800 కేలరీలు వరకు కరిగించవచ్చు. అంటే, తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు ఖర్చు చేయాలంటే రన్నింగ్ ఉత్తమ ఎంపిక.

### పొట్ట కొవ్వుపై ప్రభావం:
పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును కరిగించడానికి రన్నింగ్ చాలా వేగంగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని మెటబాలిజం రేటును పెంచి, వ్యాయామం ముగిసిన తర్వాత కూడా కేలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. అయితే, నడక వల్ల కూడా క్రమంగా కొవ్వు తగ్గుతుంది, కానీ దీనికి ఎక్కువ సమయం పడుతుంది.

### నడక:
వయసు పైబడిన వారు, అధిక బరువు (Obesity) ఉన్నవారు, కీళ్ల నొప్పులు లేదా గుండె సమస్యలు ఉన్నవారికి నడక సురక్షితం. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.

### పరుగు:
వేగంగా బరువు తగ్గాలనుకునే యువకులు, ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేనివారు రన్నింగ్ ఎంచుకోవచ్చు. ఇది ఎముకల బలాన్ని పెంచుతుంది.

### జాగింగ్ vs రన్నింగ్:
రన్నింగ్ కంటే కొంచెం తక్కువ వేగంతో పరిగెత్తడాన్ని జాగింగ్ అంటారు. రన్నింగ్ చేయలేని వారు జాగింగ్‌తో ప్రారంభించి, నెమ్మదిగా వేగాన్ని పెంచవచ్చు.

### ముఖ్యమైన చిట్కాలు:
ఏదో ఒక రోజు చేయడం కంటే, రోజూ కనీసం 3045 నిమిషాల పాటు వ్యాయామం చేయడం ముఖ్యం. కీళ్లపై ఒత్తిడి పడకుండా ఉండటానికి మంచి వాకింగ్ లేదా రన్నింగ్ షూస్ ధరించాలి. వ్యాయామంతో పాటు సరైన పోషకాహారం తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. మీరు ఇప్పుడే ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభిస్తుంటే, నడకతో మొదలుపెట్టి నెమ్మదిగా రన్నింగ్‌కు మారడం మంచిది. మీ లక్ష్యం కేవలం ఫిట్‌నెస్ అయితే నడక సరిపోతుంది. అదే బరువు తగ్గడం అయితే రన్నింగ్ లేదా జాగింగ్ మేలు.



# ఆరోగ్యకరమైన కళ్లను పొందండి!
## స్పష్టమైన కంటిచూపు కోసం 7 సులభమైన టిప్స్..

ప్రస్తుతం డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర స్క్రీన్‌లు ఉపయోగించడం అనేది కంటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్న విషయం తెలిసిందే. మనం ఎక్కువ సేపు స్క్రీన్‌ను చూసినా, కంటి కండరాలు అలసిపోతాయి, కళ్ళు పొడిబారతాయి. అంతేగాక, చూపు సమస్యలు పెరిగిపోతాయి. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం సరైన జీవనశైలి, పోషకాహారం, కొన్ని చిట్కాలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

### 1. 20-20-20 సూత్రం:
అందరికీ తెలిసిన 202020 రూల్‌ని పాటించడం ద్వారా స్క్రీన్ చూడడం వల్ల కంటి కండరాలపై పడ్డ ఒత్తిడిని తగ్గించవచ్చు.
ప్రతి 20 నిమిషాలకు స్క్రీన్ చూడటం ఆపాలి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు గమనించాలి. ఈ అలవాటు కంటి కండరాలకు విశ్రాంతి ఇచ్చి, కళ్ళు పొడిబారడం, అలసటను తగ్గిస్తుంది.

### 2. సరైన భంగిమ:
స్క్రీన్ కళ్లకు కనీసం ఒక చేతి దూరంలో ఉండాలి. స్క్రీన్ కంటి స్థాయికి కాస్త దిగువగా ఉండేలా పొజిషన్ చేయాలి. గదిలో తగినంత వెలుతురు ఉండాలి, మరీ చీకటి లేదా మరీ ఎక్కువ కాంతి ఉండకూడదు.

### 3. కనురెప్పలు వాల్చడం:
స్క్రీన్ ఉపయోగిస్తున్నప్పుడు కనురెప్పలు సరిగ్గా వాల్చడం చాలా ముఖ్యం. మీరు కనీసం 60% తక్కువగా కనురెప్పలు వాల్చే అవకాశం ఉంటుంది. కనురెప్పలు వాల్చడం వల్ల కళ్ళు తేమగా ఉంటాయి, కళ్ల పొడిబారడం తగ్గుతుంది.

### 4. నిద్ర, హైడ్రేషన్:
ప్రతిరోజూ 7-9 గంటల పాటు నిద్రపోవాలి. నిద్రలేమి వల్ల కళ్ళలో పొడిబారడం, కనురెప్పలు అవడం, దృష్టి మసకబారడం వంటి సమస్యలు వస్తాయి. ప్రతిరోజూ 8-10 గ్లాసుల నీరు తాగాలి. డీహైడ్రేషన్ వల్ల కూడా కళ్ళు పొడిబారతాయి.

### 5. UV రక్షణ:
బయట ఉన్నప్పుడు UV రక్షణ ఉన్న సన్‌గ్లాసెస్ ధరించండి. ఇది కంటి శుక్లాలు, రెటీనా సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### 6. పోకాహారం
కంటి ఆరోగ్యం ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కంటికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన పోషకాలు:
**విటమిన్ A:** క్యారెట్లు, బొప్పాయి
**లూటిన్ & జింక్:** ఆకుకూరలు (పాలకూర), గింజలు
**ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్:** చేపలు, వాల్‌నట్స్, విత్తనాలు
**సిట్రస్ పండ్లు:** నారింజ, నిమ్మ

### 7. కంటి వ్యాయామాలు
**కనురెప్పలు ఆర్పడం:** కళ్ళను 10-15 సార్లు వేగంగా ఆర్పండి. ఆ తర్వాత కళ్ళు మూసి విశ్రాంతి తీసుకోండి.
**కనుబొమ్మలను తిప్పడం:** కళ్ళను నెమ్మదిగా వృత్తాకారంలో తిప్పండి. మొదట క్లాక్ వైజ్, తర్వాత యాంటీ క్లాక్ వైజ్.
**దృష్టిని మార్చడం:** మీ బొటనవేలును ముఖం దగ్గర ఉంచి దానిపై దృష్టి పెట్టండి, తర్వాత దూరంగా ఉన్న వస్తువుపై దృష్టి పెట్టండి.
ఈ చిట్కాలు కంటిపై ఒత్తిడిని తగ్గించి, చూపు దెబ్బతినకుండా కాపాడతాయి. అయితే, కంటి సమస్యలు సీరియస్‌గా మారితే.. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.





# మహాలక్ష్మికి జన్మనిచ్చింది

హీరోయిన్ రెబా మోనికా జాన్ శుభవార్త చెప్పింది. 'సామజవరగమన' తో పాటు పలు తెలుగు హిట్ సినిమాల్లో నటించిన ఆమె తల్లిగా ప్రమోషన్ పొందింది. తాజాగా ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ శుభవార్తను ఆమెనే సోషల్ మీడియా వేదికగా అందరితో పంచుకుంది. రెబా మోనికా తన భర్తతో పాటు కూతురు ఫేస్ కనిపించకుండా దిగిన ఫోటోని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తూ.. 'జులై 22 సాయంత్రం 4 గంటల 15 నిమిషాలకు నాకు కూతురు పుట్టింది పుట్టింది. తన పేరు కియారా జోసెఫ్' అని పేర్కొందీ అందాల తార. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల వుతున్నాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు రెబా మోనికా జాన్ కి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాగా రెబా మోనికా జాన్, జోమన్ జోసెఫ్ లది ప్రేమ వివాహం. 2022లో వీరు పెద్దల సమక్షంలో పెళ్లి పీటలెక్కారు. భర్త జోమాన్ జోసెఫ్ ఒక ఎమ్మెన్సీ కంపెనీలో కన్సల్టెంట్ గా పని చేస్తున్నాడు. అలాగే కొన్ని వ్యాపారాలు కూడా ఉన్నాయి. బెంగళూరుకు చెందిన రెబా మోనికా 2016లో జకబింటే స్వర్గరాజ్యం అనే ఒక మలయాళం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే నటించింది. ఫోరెన్సిక్, జరుగండి, బిగిల్, మైఖేల్, ఎఫ్.ఐ.ఆర్, బూ తదితర హిట్ సినిమాల్లో రెబా కీలక పాత్రలు పోషించింది. ఓ వైపు హీరోయిన్ గా నటిస్తూనే, మరోవైపు బిగిల్ వంటి సినిమాల్లో స్పెషల్ రోల్స్ తో ఆడియెన్స్ ను ఆకట్టుకుందీ అందాల తార. ఇక శ్రీవిష్ణు హీరోగా నటించిన సామజవరగమన సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది రెబా. ఇందులో ఆమె అందం, అభినయానికి మంచి మార్కులే పడ్డాయి. ఇక మ్యాడ్ స్క్వేర్ సినిమాలో రెబా చేసిన స్వాతి రెడ్డి సాంగ్ అయితే చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఈ సాంగ్ లో ఆమె వేసిన స్టెప్పులకు యూట్యూబ్ షేక్ అయ్యింది. ఇక చివరిగా శ్రీ విష్ణు హీరోగా నటించిన మృత్యుంజయ్ సినిమాలో కనిపించింది రెబా. ఇందులో ఆమె పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో యాక్ట్ చేసింది.



# ఓటీటీలోకి వస్తోన్న బయోపిక్

**మైఖేల్ జాక్సన్ 'మైఖేల్' స్ట్రీమింగ్ ఎప్పుడంటే..!**

ప్రపంచ సంగీత చరిత్రలో తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న 'కింగ్ ఆఫ్ పాప్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రతిష్ఠాత్మక బయోపిక్ 'మైఖేల్' (Michael) బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రం ఏకంగా 1.01 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8,700 కోట్లకు పైగా) వసూళ్లు సాధించి, ప్రపంచ సినీ చరిత్రలో అత్యధిక కలెక్షన్లు రాబట్టిన బయోపిక్‌గా కొత్త రికార్డు నెలకొల్పింది. ఈ చిత్రంలో మైఖేల్ జాక్సన్ పాత్రను ఆయన మేనల్లుడు జాఫర్ జాక్సన్ పోషించడం విశేషం. తన హావభావాలు, డ్యాన్స్ స్టైల్, వేదికపై ఎనర్జీతో జాఫర్ జాక్సన్ ప్రేక్షకులను పూర్తిగా మెప్పించాడు. తెరపై మైఖేల్ జాక్సన్‌ను మరోసారి సజీవంగా చూసిన అనుభూతిని అభిమానులకు అందించాడు. హాలీవుడ్ దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా మైఖేల్ జాక్సన్ బాల్యం నుంచి ప్రపంచ పాప్ సంగీత సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించుకున్నాడో అద్భుతంగా చూపించింది. ముఖ్యంగా ఆయన కుటుంబ సంగీత బృందం 'జాక్సన్ 5' రోజులు, అనంతరం సోలో ఆర్టిస్టుగా ఎదిగిన తీరు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది అభిమానులను సంపాదించిన ప్రయాణం, ఆయన కెరీర్‌లోని ఎన్నో కీలక ఘట్టాలను భావోద్వేగంగా ఆవిష్కరించింది. సంగీత ప్రియులు మాత్రమే కాదు, సినీ అభిమానులను కూడా ఈ చిత్రం ఆకట్టుకుంది. మైఖేల్ జాక్సన్‌కు సంబంధించిన ఎన్నో అరుదైన సంఘటనలు, అద్భుతమైన సంగీత ప్రదర్శనలు, విజువల్ ట్రీట్‌గా నిలిచే సన్నివేశాలు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన అభిమానులకు ఇప్పుడు గుడ్‌న్యూస్. ఆగస్టు 29 నుంచి ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం జియో హాట్‌స్టార్‌లోని పీకాక్ హబ్ ద్వారా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. ఇంగ్లీష్‌తో పాటు హిందీ ఆడియోల్లో కూడా ఈ సినిమా వీక్షించవచ్చు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రైమ్ వీడియోలో రెంట్ పద్ధతిలో అందుబాటులో ఉన్నప్పటికీ, జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రైబర్లు ఎలాంటి అదనపు చార్జీలు లేకుండానే తమ సబ్‌స్క్రిప్షన్‌తో ఈ సినిమాను వీక్షించే అవకాశం పొందనున్నారు. మైఖేల్ జాక్సన్ సంగీతాన్ని ఇష్టపడే వారికి, ఆయన జీవితం గురించి తెలుసుకోవాలనుకునే వారికి ఈ బయోపిక్ తప్పక చూడాల్సిన చిత్రంగా సినీ విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. థియేటర్లలో చరిత్ర సృష్టించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో కూడా అదే స్థాయిలో ఆదరణ పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన లెజెండరీ పాటలు, డ్యాన్స్ ప్రదర్శనలు, భావోద్వేగ కథనం ఈ సినిమాను మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాయి.

# అనుకున్న సమయానికే ఇరుముడి



రవితేజ తాజా చిత్రం 'ఇరుముడి' విడుదల తేదీ విషయంలో ఎలాంటి అయోమయం లేదని, ముందుగా ప్రకటించినట్లుగా ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకొస్తున్నదని మంగళవారం మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో ఆధ్యాత్మిక అంశాల కలబోతగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌గ్లింప్స్‌తో పాటు 'ఇరుముడి కట్టు' అనే అయ్యప్పభక్తి పాటకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని చిత్రబృందం వెల్లడించింది. త్వరలో ఈ సినిమాలోని రెండోపాటను రిలీజ్ చేస్తామని చిత్ర దర్శకుడు శివ నిర్వాణ తెలిపారు. ప్రియాభవానీశంకర్, సాయికుమార్, బేబీ నక్షత్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: శివ నిర్వాణ.

# "చెన్నై లవ్ స్టోరీ" టీమ్ ఒక కల్ట్ లవ్ స్టోరీని ప్రేక్షకులకు అందించారు



హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా నటించిన "చెన్నై లవ్ స్టోరీ" సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో ఆకట్టుకున్నారంటూ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ స్పందిస్తున్నారు. ప్రశంసలతో పాటు మంచి వసూళ్లు దక్కించుకుంటోంది "చెన్నై లవ్ స్టోరీ" సినిమా. ఈ సినిమా 3 రోజుల్లోనే 40.1 కోట్ల రూపాయలు ఆర్జించింది. ఈ నేపథ్యంలో ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ మీట్ ను యువసామ్రాట్ నాగచైతన్య ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో నిర్వహించారు.

హీరో నాగచైతన్య మాట్లాడుతూ ఈ ఈవెంట్ కు వచ్చినందుకు నాకు థ్యాంక్స్ చెబుతున్నారు. నాకు కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం లేదు. ఈ వేదిక మీద మీ అందరి సక్సెస్ సెలబ్రేట్ చేయడం నాకు హ్యాపీగా ఉంది. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కు అతిథిగా వస్తారా అని సాయి రాజేష్ అడిగారు. నేను వేరే బిజీ వర్క్ వల్ల రాలేకపోయాను. అప్పుడు చాలా బాధపడ్డా. ఈ సినిమా సక్సెస్ అయ్యాక కాదు సక్సెస్ కు ముందే వీళ్ల మూవీని ప్రమోట్ చేయాలని నా మనసులో బలంగా ఉండేది. నాకు పర్సనల్ గా లవ్ స్టోరీస్ అంటే చాలా ఇష్టం. కోవిడ్ తర్వాత లవ్ స్టోరీస్ తగ్గిపోతుంటే బాధపడ్డాను. లవ్ స్టోరీస్ చూసేందుకు ప్రేక్షకులు థియేటర్స్ కు వెళ్తారా వెళ్లరా అని భయపడ్డాను. మెల్లిగా ఆ ట్రెండ్ మళ్లీ మొదలైంది. ఈ చెన్నై లవ్ స్టోరీతో మరో కల్ట్ లవ్ స్టోరీ ఇండస్ట్రీకి ఇచ్చారు. మనం ఎన్నో విభిన్నమైన ప్రేమ కథలు చూశాం. పెళ్లయ్యాక, లవ్ బ్రేకప్ అయ్యాక వాళ్ల కథలు ఎలా ఉంటాయి అనే సంక్లిష్టమైన బ్యాక్ డ్రాప్ లు కూడా వస్తున్నాయి. ఈ తరం ప్రేక్షకులు అలాంటి ప్రేమ కథలకే ఎక్కువ కనెక్ట్ అవుతున్నారు. ఒక జంట తమ జీవితంలోని ఎత్తుపల్లాలు, జయాపజయాలు గురించి డిస్కస్ చేసుకునే మూవ్ మెంట్స్ ను ఏ ప్రేమ కథల్లోనూ క్యాప్చర్ చేయడం లేదు. ఆ తరహా స్టోరీస్ రావాలని, ఆ టాపిక్స్ దర్శకులు ఎంచుకోవాలని ఎదురుచూస్తున్నాను. ఒక యాక్టర్ గా అలాంటి ప్రేమ కథలు వస్తే బాగుండును అనుకున్నాను. చెన్నై లవ్ స్టోరీలో నేను కోరుకునే ప్రేమ కథను చూశాను. ఈ సినిమా చూశాక ఎంతో సంతోషించాను. పరిణితితో రాసిన ప్రేమ కథ ఇది. ఇంత మంచి కథ రాసి మరో దర్శకుడికి ఇవ్వడంలోనే సాయి రాజేష్ గొప్పదనం కనిపిస్తోంది. తనతో పాటు తన వాళ్లూ ఎదగాలని సాయి రాజేష్ చేసిన ప్రయత్నానికి హ్యాట్సాఫ్. కాంప్లెక్స్ ఎమోషన్స్ ఉన్న ఇలాంటి మెచ్యూర్డ్ లవ్ స్టోరీని రవి నంబూరి చక్కగా తెరకెక్కించాడు. అందరికీ ఎమోషన్స్ కనెక్ట్ అయ్యేలా మూవీని ప్రెజెంట్ చేశాడు. ప్రతి ఆర్టిస్ట్ అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు. మంచి కంటెంట్ తో సినిమా చేయడం, ఆ సినిమాను ప్రతి ఒక్కరికీ చేర్చడం ఎలాగో ఎస్ కేఎన్ కు తెలుసు. తండేల్ టైమ్ లో ప్రమోషన్ లో ఎస్ కేఎన్ చాలా సపోర్ట్ చేశాడు. ఈ ఈవెంట్ లో కిరణ్ మాట్లాడిన తర్వాత నేను చాలా ఎమోషనల్ అయ్యాను. ఇంటికి వెళ్లి కూడా అదే ఆలోచనలో ఉండిపోయాను. తన కష్టాలు, అడ్డంకులన్నీ దాటుకుని ఎన్నో మెట్లు పైకి ఎక్కి తనకంటూ ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నాడు. తను సినిమా కోసం ఎంత కష్టపడతాడో తెలుసు. ఈ సినిమా బ్రాస్ లెట్ ఇంకా వేసుకునే ఉన్నాడు. శేఖర్ కమ్ముల గారి లవ్ స్టోరీ సినిమా టైమ్ లో గౌరి నాకు పరిచయం. తన క్యారెక్టర్ పర్ ఫార్మ్ చేసి వెళ్లిపోయేది. నివి లాంటి క్యారెక్టర్ ను యాక్సెప్ట్ చేసి తన పర్ ఫార్మెన్స్ తో మెప్పించడం సులువైన పనికాదు. ఈ సినిమా గౌరికి టర్నింగ్ పాయింట్. ఈ సినిమాలో గౌరి చేసిన కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు కన్నీళ్లు వచ్చాయి. అమ్మ ప్రేమ గురించి కిరణ్ చేసిన సీన్, చెప్పిన డైలాగ్స్ కూడా ఎమోషనల్ అయ్యేలా చేశాయి. అంత బాగా పర్ ఫార్మ్ చేసిన వీళ్లిద్దరికి హ్యాట్సాఫ్. ఈ టీమ్ అందరిలో ఒక కామన్ ఫ్యాక్టర్ ఉంది. ఈ విజయానికి కారణమైన ప్రేక్షకులకు థ్యాంక్స్.

# ఆ స్టార్ హీరోనే.. ఆయనే లేకపోతే..

దక్షిణాది చిత్ర పరిశ్రమలో అగ్రతారగా వెలుగొందిన నటి మీనా, తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎందరో స్టార్ హీరోలతో కలిసి నటించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో, ఆమె తన కెరీర్, సహ నటులతో తన అనుభవాలు, అలాగే వ్యక్తిగత ఎదుగుదల గురించి లోతైన విషయాలను పంచుకున్నారు. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ, నాగార్జున, రాజశేఖర్, మోహన్ బాబు, నరేష్, రాజేంద్ర ప్రసాద్ వంటి అగ్రశ్రేణి నటులతో కలిసి పనిచేసిన తన అనుభవాలను మీనా గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా, వెంకటేష్‌తో తన కెరీర్లో అత్యధిక విజయాలు సాధించానని, ఆయనతోనే తనకు అత్యంత కంఫర్ట్ గా, స్నేహపూర్వకంగా ఉండేదని మీనా స్పష్టం చేశారు. "డెఫినిట్లీ వెంకీ గారు" అని చెప్పిన ఆమె, ఆయనతో మంచి అనుబంధం ఉందని, ఎక్కువ హిట్‌లు వెంకటేష్‌తోనే వచ్చాయని తెలిపారు. మోహన్ బాబుతో తన అనుభవాలు పూర్తిగా భిన్నంగా ఉండేవని మీనా నవ్వుతూ చెప్పారు. "అల్లరి మొగుడు" చిత్రం సమయంలో తాను చాలా చిన్నవయస్సులో ఉన్నానని, ఆయన అల్లరి చేసేవారని, బెదిరించేవారని తెలిపారు. అప్పట్లో తెలుగు సరిగ్గా రాకపోవడం వల్ల, ఆయన సరదాగా మాట్లాడేది అర్థం కాలేదని, మొదట్లో ఆయనంటే కొంచెం భయం ఉండేదని మీనా పేర్కొన్నారు. మోహన్ బాబు ధామ్ ధూమ్ అని మాట్లాడటం, అందరినీ రేయ్, రారా అని పిలవడం వంటివి మిగతా హీరోలందరితో పోలిస్తే చాలా విభిన్నంగా ఉండేవని ఆమె వివరించారు. అయితే, కాలక్రమేణా ఆయన ఒక స్వీట్‌హార్ట్ అని, బయట కనిపించే దానికి భిన్నంగా లోపల చాలా మంచి వ్యక్తి అని తనకు అర్థమైందని మీనా తెలిపారు. ఆయన కుటుంబంతో, లక్ష్మి, విష్ణు, మనోజ్ లతో కలిసి అంతాక్షరి, మ్యూజికల్ చైర్స్ ఆడిన జ్ఞాపకాలను కూడా ఆమె గుర్తుచేసుకున్నారు. తన కెరీర్‌లో అల్లరి, కొంటె పాత్రలు చేయడానికి చాలా ఇష్టపడేదానినని మీనా వెల్లడించారు. హైలీ సెంటిమెంటల్ పాత్రల కంటే అల్లరి పాత్రలలో తన నిజమైన వ్యక్తిత్వం బయటపడేదని ఆమె పేర్కొన్నారు. తన వృత్తి నైపుణ్యం గురించి మాట్లాడుతూ, "నాకున్న ఒకటే ఆయుధం ఏంటంటే, నేను చాలా ప్రొఫెషనల్,. ఈ అమ్మాయి తప్పు అని ఎక్కడా, ఎవరూ, ఎప్పుడూ చెప్పలేరు" అని మీనా అన్నారు. తన వృత్తిపరమైన నిజాయితీ తన అతి పెద్ద బలం అని, అది తనను ఉన్నత స్థానంలో నిలబెట్టిందని తెలిపారు. తన సినీ జీవితంలో తనకు పెళ్లి ప్రపోజల్స్ రాలేదా అని అడిగినప్పుడు, తాను చాలా చిన్నవయస్సులో ఉండటం, ప్రేమ, మనుషుల సంబంధాల గురించి అర్థం చేసుకోవడానికి చాలా సమయం పట్టిందని సరదాగా బదులిచ్చారు.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**